19వ వసంతంలోకి..

నేటి దినపత్రిక **సూర్య**

www.suryaa.com

**ప్రకాశం బాపట్ల**

శనివారం 8 నవంబరు 2025 | పేజీలు 8



- ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేయాలి
- అర్హులందరికి ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలి
- తుపానుతో నష్టపోయిన ప్రజలకు అండగా నిలవాలి
- ప్రజాప్రతినిధులు లేవనెత్తిన సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి
- జిల్లా సమీక్ష మండలి సమావేశంలో జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి
- జిల్లా సమగ్రాభివృద్ధికి సమన్వయంతో పని చేయాలి: మంత్రి స్వామి
- ఎంపి నిధుల ఆర్వో ప్లాంట్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి: ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి
- గుండ్లకమ్మ టు ఒంగోలు పైప్ లైన్ పెండింగ్ పనులను పూర్తి చేయాలి: ఎమ్మెల్యే దామచర్ల

# ప్రణాళికతో జిల్లాను అభివృద్ధి చేయాలి



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో సమగ్రమైన ప్రణాళికలతో పని చేయాలని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా సమీక్ష మండలి సమావేశం జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆర్డబ్ల్యూఎస్, పబ్లిక్ హెల్త్, మున్సిపల్, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్, వ్యవసాయ, ఉద్యాన శాఖ, మైక్రో ఇరిగేషన్, పశు సంవర్ధక శాఖ, మార్కెటింగ్, అటవీ శాఖ, జాతీయ రహదారులు తదితర అంశాలపై క్షుణ్ణంగా సమీక్షించి ఆయా కార్యక్రమాల అమలులో నెలకొని ఉన్న సమస్యల పరిష్కారానికి ఇంచార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశానికి రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి, పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, జిల్లా ఎస్పి హర్షవర్ధన్ రాజు, ఒంగోలు, మార్కాపురం, కనిగిరి, గిద్దలూరు, యర్రగొండపాలెం, ఎస్.ఎన్.పాడు శాసన సభ్యులు దామాచర్ల జనార్ధనరావు, కందుల నారాయణరెడ్డి, డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి, టి.చంద్రశేఖర్, బి.ఎన్ విజయకుమార్, 20 సూత్రాల

మిగతా 8లో

# ఏడాదిలో వెలిగొండ పూర్తి

- ఆయకట్టుకు పూర్తిస్థాయిలో నీరందిస్తాం
- శరవేగంగా ప్రాజెక్టు నిర్మాణ పనులు
- 'మొంథా తుపానుతో దెబ్బతిన్న ఫీడర్ కెనాల్
- జంట సొరంగాల్లో నీటిని తొలగించాలి
- ఎమ్మెల్యే కందుల, ఎరిక్షన్‌తో కలిసి పురోగతిపై సమీక్ష
- నిపుణులతో కలసి పరిశీలించిన మంత్రి నిమ్మల



పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్ : వెలిగొండ ప్రాజెక్టు పనులు వచ్చే సంవత్సరానికి పూర్తి చేసి ఆయకట్టు రైతాంగానికి పూర్తిస్థాయిలో నీరు అందిస్తామని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. ఇటీవల మొంథా తుపాను కారణంగా దెబ్బతిన్న వెలిగొండ ఫీడర్ కెనాల్‌ను ఇరిగేషన్ నిపుణుల బృందంతో శుక్రవారం ఆయన పరిశీలించారు. మెంథా తుపాను వర్షాలకు ఫీడర్ కెనాల్ 850 మీటర్ వద్ద, వంద అడుగుల పొడవున 30 అడుగుల లోతులో పడిన గండిని చూశారు. జంట సొరంగాలలోకి 9 కి.మీ చొచ్చుకు వచ్చిన నీటిని తొలగించే పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. భవిష్యత్తులో కూడా వచ్చే వరదలను దృష్టిలో పెట్టుకుని ఫీడర్ కెనాల్ సీసీ వాల్ లైనింగ్ నిర్మాణంలో డిజైన్స్ అప్రూవల్ చేయమని సూచించారు. ఈ సందర్భంగా వెలిగొండ క్యాంప్ ఆఫీస్‌లో ప్రాజెక్ట్ పెండింగ్ పనులపై అధికారులు, ఏజెన్సీల

మిగతా 8లో



4,5 లో...

## పండుగలా కదిలొచ్చారు

# మెగా ట్రీ ప్లాంటేషన్ సక్సెస్

- ఒకేరోజు ఒంగోలులో 5 వేల మొక్కలు నాటిన వైనం
- అంజయ్యరోడ్డులో ప్రారంభించిన మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, డాక్టర్ స్వామి, ఎంపి మాగుంట
- వేలాదిగా భాగస్వాములైన విద్యార్ధిని, విద్యార్థులు
- ఎమ్మెల్యే దామచర్ల సంకల్పానికి సర్వత్రా మద్దతు

# వందేమాతరం గీతం భారతీయులందరికీ గర్వకారణం

- 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మానవహారం
- గీతాన్ని ఆలపించిన మంత్రులు ఆనం, మాగుంట, కలెక్టర్, ప్రజాప్రతినిధులు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : వందేమాతరం గీతం భారతీయులందరికీ గర్వకారణం అని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. ఈ గీతాన్ని మొదటిసారి ఆలపించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వ పిలుపుమేరకు శుక్రవారం ఉదయం ప్రకాశం భవనం సమీపంలోని చర్చి సెంటరు, అంబేద్కర్ విగ్రహం వద్ద పెద్ద సంఖ్యలో ప్రజలు మానవహారంగా ఏర్పడి ఈ గీతాన్ని ఆలపించారు. ముఖ్యఅతిథిగా మంత్రి మాట్లాడుతూ భారతీయులందరూ ఒకటేనని ఐక్యతను చాటుతూ స్వాతంత్రోద్యమ స్ఫూర్తిని రగిలించిన వందేమాతరం గీతం గొప్పదనాన్ని నేటి తరానికి కూడా తెలియజేసేలా కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా ఈ గీతాలాపనకు పిలుపునిచ్చిందన్నారు. మంత్రి డాక్టర్ స్వామి మాట్లాడుతూ తరాలు మారినా వన్నె తరగని గీతం వందేమాతరం అన్నారు. కలెక్టర్ పి.రాజాబాబు మాట్లాడుతూ స్వాతంత్రోద్యమ సమయంలో ప్రజల్లో ఈ గీతం శక్తిని నింపిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు, రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, పిడిసిసి

మిగతా 8లో



## టిడిపి నేత జయప్రకాష్‌ను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ బాపట్ల జిల్లా అధికార ప్రతినిధి వేల్పుల జయప్రకాష్ తండ్రిగారైన చిన్న సోమయ్య ఇటీవల మృతిచెందగా శుక్రవారం వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు జయ ప్రకాష్ ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ సందర్భంగా చిన్న సోమయ్య మృతికి గల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయనతోపాటు మార్కెటింగ్ శాఖ జె డి కాకుమాను శ్రీనివాసరావు, పార్టీ నాయకులు షేక్ అనీఫ్,కొడాలి వెంకట్రావ్,వట్టిప్రోలు ఏబు,వేల్పుల రవి ప్రసాద్,సొసైటీ డైరెక్టర్ గవిని లక్ష్మీ దుర్గ, గ్రామ ఉపసర్పంచ్ పల్ల వాసుదేవరాయుడు,తదితరులు ఉన్నారు.



## దేశభక్తి గీతం వందేమాతరం: సిడిపిఓ లక్ష్మీదేవి

అమృతలూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: భరత మాత ముద్దు బిడ్డలలో చైతన్యాన్ని నింపిన దేశభక్తి గీతం వందేమాతరం అని అమృతలూరు ప్రాజెక్ట్ ఐసిడిఎస్ అధికారిని ఏ లక్ష్మీదేవి అన్నారు.శుక్రవారం అమృతలూరు ప్రాజెక్ట్ ఐసిడిఎస్ కార్యాలయంలో సూపర్వైజర్లు నాంచారమ్మ విజయలక్ష్మి ఆధ్వర్యం లో జరిగిన జాతీయ గేయం వందేమాతరం15 వసంతాల వేడుకలలో సిడిపిఓ లక్ష్మీదేవి ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు.అనంతరం సూపర్వైజర్లు అంగన్వాడీ కార్యకర్తలతో కలిసి వందేమాతర జాతీయగీతాలపన చేశారు.ఈ సందర్భంగా సిడిపిఓ లక్ష్మీదేవి మాట్లాడుతూ ఎంతో మంది స్వతంత్ర సమరయోధుల కు స్ఫూర్తి నిచ్చిన గీతం వందేమాతరం అన్నారు. వందేమాతర గీతానికి150 వసంతాల పూర్తయిందన్నారు. సూపర్వైజర్ నాంచారమ్మ,విజయలక్ష్మి,సునీత, శకుంతల, పద్మా వతి,సంపూర్ణ, రజని, ఫజరున్నిసా,అమృతవాణి, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## బిర్సా ముండా జీవితం అందరికీ ఆదర్శం

నగరం, మేజర్‌న్యూస్: బ్రిటీషు వలసవాదంపై తిరుగుబాటుగా సాగిన భారతీయ స్వాతంత్ర్య పోరాటంలో ప్రముఖ వ్యక్తిగాను, గిరిజన ప్రజల హక్కుల కోసం బ్రిటీషు పాలనకు వ్యతిరేకంగా బిర్సా ముండా పోరాడి నిలిచారని స్థానిక మండల విద్యాశాఖాధికారి గంటా వీరాంజనేయులు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పెదపల్లి–గొల్లపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బిర్సా జయంతి ఉత్సవాలు నిర్వహించారు. గిరిజనుల హక్కుల సాధనకై బ్రిటీషు పాలనకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసిన బిర్సా ముండా జీవితం అందరికీ ఆదర్శమని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు జి. సాంబశివరావు, ఉపాధ్యాయులు కిషోర్, శ్రీనివాసరావు, రమేష్, కోటేశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలలో వందేమాతరం వార్షికోత్సవం

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలంలోని పల్లికోన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (నార్త్)నందు శుక్రవారం వందేమాతరం 15వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. సందర్భంగా విద్యార్థులు, పాఠశాల ప్రధానో పాధ్యాయులు పడట వెంకటేశ్వరరావు, సహోపాధ్యాయని కొక్కిలిగడ్డ జాగ్యలక్ష్మి మరియు ఎంపీటీసీ సభ్యులు దున్న తిరుపతి బాబు గ్రామ పెద్దలతో కలిసి వందేమాతరం గీతాలాపన చేశారు.



# వ్యవసాయశాఖ తీరుపై ఎమ్మెల్యే ఆనందబాబు ఆగ్రహం

వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: ఇటీవల సంభవించిన మొంథా తుఫాను కారణంగా రైతులు పంట నష్టపోతే వ్యవసాయ శాఖ అధికారులకు పంటలను పరిశీలించే తీరిక లేదా అంటూ వ్యవసాయ శాఖ అధికారులపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు.శుక్రవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే ఆనందబాబు ప్రజా దర్బార్ నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రజల నుంచి వచ్చిన అర్జీలు స్వీకరించారు మొంథా తుఫాను కారణంగా పంటలు నష్టపోయిన తమ పంటలను నష్టపరిహారం జాబితాలో రాయలేదంటూ బలిజేపల్లి గ్రామానికి చెందిన రైతులు ఎమ్మెల్యేకి ఫిర్యాదు చేయగా దీనిపై ఎమ్మెల్యే ఆనందబాబు వ్యవసాయ శాఖ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.వేమూరు మండలం నుండి నష్ట పరిహారం లేదంటూ రిపోర్టులు ఎలా పంపారని మీరు క్రింది స్థాయిలో అంతమంది సిబ్బంది ఉండి పంటలను ఎందుకు పరిశీలన చేయలేదని ప్రశ్నించారు, దీనిపై కలెక్టర్ కు ప్రియా చేస్తానని హెచ్చరించారు.అదేవిధంగా రెవెన్యూపరమైన



సమస్యలు గురించి కొందరు ఫిర్యాదు చేయగా అక్కడే ఉన్న రెవెన్యూ అధికారులను ప్రశ్నించి ఆ సమస్య పరిష్కారం చేయాలంటూ అధికారులు ఆదేశించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కారం పొందే విధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,మంత్రి నారా లోకేష్ ఆలోచించు ప్రజా దర్బార్ నిర్వహించడం జరుగుతుందని గుర్తు చేశారు. నియోజకవర్గంలో నిరంతరం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే రీతిలో పనిచేయడం జరుగుతుందన్నారు, ముఖ్యంగా రెవెన్యూ పరమైన విషయాలలో గత ప్రభుత్వంలో ఏర్పడినటువంటి తప్పిదాల కారణంగా కొన్ని పనులు పరిష్కారం కాక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని అటువంటి వాటిని కూడా అసత్రమై పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని ఆయన వివరించారు.ముందుగా వందే మాతరం జాతీయ గీతం రచించబడి 150 వసంతాలు పూర్తయిన సందర్భంగా వందేమాతరం గీతాన్ని ఆలపించి కార్యక్రమాన్ని ప్రారంబి .ంచారు ప్రజాదర్బార్లో మార్కెట్ యార్డ్ చైర్మన్ గొట్టిపాటి జయ వెంకట పూర్ణ కుమారి,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ జొన్నలగడ్డ విజయబాబు, వైస్ చైర్మన్ అమ్మిశెట్టి కిషోర్, తహసిల్దార్ సుశీల,ఎంపీడీవో రవికుమార్,సిఐ రామాంజనేయులు, ఏపీఎం శోభన్,ఏవో ప్రేమ్ సాగర్, వివిధ శాఖల అధికారులు,సివి ఏపీ యూనిట్ సభ్యులు, పెరవలి, వరహాపురం సొసైటీల అధ్యక్షులు ఉక్కుర్తి నాగేశ్వరరావు,బొల్లి ముంత నాగ కుమార్,పార్టీ నాయకులు, అర్జీదారులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమరయోధులకు స్ఫూర్తినిచ్చిన వందేమాతరం



కొల్లూరు, మేజర్‌న్యూస్: స్వతంత్ర సమరయోధుల కు స్ఫూర్తినిచ్చిన జాతీయ గీతం వందేమాతరమని ఎంపీడీవో నరసింహారావు అన్నారు.శుక్రవారం కొల్లూరు మండల పరిషత్ కార్యాలయంలో వందేమాతర గీతంను ఆలపించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఎంపీడీవో కార్యాలయం వద్ద జెండాను ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ వందేమాతరం గేయం యొక్క స్ఫూర్తిని యువకులు తమ జీవిత విలువల్లో ప్రతి బింబాలని అన్నారు. వందేమాతర గేయం దేశభక్తి ఉద్యమానికి కొత్త బలం ఇచ్చిందన్నారు. మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో అంగన్వాడి కేంద్రాల్లో, పాఠశాలల్లో వందేమాతరం 150 సంవత్సరాల వేడుకలను నిర్వహించారు. వందేమాతరం ప్రజలందరినీ ఒకే జాతిగా ఒకే దిశగా సంకల్పంతో నడిపించే ఒక శక్తిగా పనిచేస్తుందని అధికారులు తెలిపారు. వందేమాతర గేయం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అధికారులు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్తలు ,తమ కార్యాలయాల్లో వేడుకలను ఘనంగా నిర్వహించారు.



## సేంద్రియ పంటతోనే ఆరోగ్యం

నగరం, మేజర్‌న్యూస్: రసాయన ఎరువులు తగ్గించి సేంద్రియ ఎరువులు వాడటం వలన భూమిని కాపాడుకోవచ్చని, పురుగు మందుల అవశేషాలు తక్కువగా ఉండే మందులు వాడితే మనిషి ఆరోగ్యంగా ఉంటాడని స్థానిక మండల వ్యవసాయాధికారి వి. రమేష్‌బాబు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బోరమాదిగపల్లి గ్రామంలో నిర్వహించిన పొలంబడి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ ద్వారా ఇండి గ్యాప్ సర్టిఫికెట్ పొందవచ్చని, తద్వారా రైతులు పండించిన సేంద్రియ పంటను ప్రభుత్వం ద్వారా అధిక ధరకు అమ్ముకునే అవకాశం ఉందన్నారు. అనంతరం రైతులకు పొలంబడి కిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎఇఓలు, విఏఏలు, రైతులు పాల్గొన్నారు.

## నిరుపేద గిరిజనులకు మానవతా సంస్థ సాయం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: ఆలపాటి సేవలు అభినందనీయమని కర్లపాలెం మానవత శాఖ అధ్యక్షులు తూనుగుంట్ల వెంకటసుబ్బారావు అన్నారు.శుక్రవారం స్థానిక కొత్త నందాయపాలెం లో గిరిజన కాలనీలో ఉన్న 20 మంది గిరిజన కుటుంబాలకు ఆలపాటి వెంకటరమణ జన్మదిన సందర్భంగా ఆహార పదార్థాలు, నిత్యవసర సరుకులను అందించారు. ఈ సందర్భంగా ఇన కొల్లు పోలీస్ రావు మాట్లాడుతూ గిరిజన అభివృద్ధికి అందరు కృషి చేయాలని అన్నారు. పది తరాల పేదరికం విద్య పోగొడుతుంది అందరూ పిల్లలను జాగ్రత్తగా చదివించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆలపాటి వెంకటరమణ ,అధ్యక్షులు తూనుగుంట్ల వెంకట సుబ్బారావు, ఉపాధ్యక్షులు బేతాళము నాగరాజు,కార్యదర్శి మందపాటి పరమానంద కుమార్, కోశాధికారి లలిత బాబు , డైరెక్టర్ పోలీసు రావు, కూ నం మోహిని లక్ష్మి సందీప్, ఎం కోటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.



## సమాజ శ్రేయస్సు క్రమశిక్షణతో ఎన్‌సిసి క్యాడెట్లు

నగరం, మేజర్‌న్యూస్: ఎన్‌సీసీ క్యాడెట్లు క్రమశిక్షణతో సమాజ శ్రేయస్సు కలిగి ఉంటారని, క్యాడెట్లకు రిజర్వేషన్ సౌకర్యం ఉన్నందున ఆయా రంగాల్లో మంచి ఉద్యోగాలు పొందే అవకాశం ఉందని స్థానిక శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ వల్లభనేని బుచ్చయ్యచౌదరి అన్నారు. సోమవారం కళాశాలలో తెనాలి 22 ఆంధ్ర బెటాలియన్ వారు ఎన్‌సీసీ క్యాడెట్ల ఎంపిక నిర్వహించారు. ఎంపికలో కళాశాల విద్యార్థులు పురుషులు 30 మంది, స్త్రీలు 15 మందిని ఎంపిక చేశారు. లెఫ్టినెంట్ కల్నల్ ఎ. ఉదయ్‌కుమార్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మహేష్‌లు ఎంపికైన క్యాడెట్లకు మోటివేషనల్, లీడర్‌షిప్, క్రమశిక్షణ గురించి వివరించారు. తొలుత ఎన్‌సీసీ కార్యాలయాన్ని వారు పరిశీలించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అనగాని హరికృష్ణ, ఎన్‌సీసీ ఆఫీసర్ వి. సాంబమూర్తి, కార్యాలయ సూపరింటెండెంట్ పి. అమరేష్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

## తుపాను బాధితులకు సీఎం, డిప్యూటీ సీఎం సాయం



వేటపాలెం, మేజర్‌న్యూస్: మొంథా తుఫాను ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంతంలో భారీ ఆస్తి నష్టం జరిగినా ప్రాణ నష్టం జరగకపోవడం కూటమి ప్రభుత్వం తీసుకున్న ముందస్తు చర్యల ఫలితమని జనసేన పార్టీ చీరాల నియోజకవర్గ చేనేత వికాస విభాగ అధ్యక్షుడు బుద్ధి శ్రీహర్ష అన్నారు. జనసేన పార్టీ చీరాల నియోజకవర్గ కార్యాలయంలో శుక్రవారం ఆయన ఆధ్వర్యంలో పత్రికా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ తుఫాను సమయంలో చూపిన ప్రత్యేక దృష్టి వల్లే పెద్ద నష్టం తప్పిందని తెలిపారు.తీర ప్రాంతంలో ఎక్కువగా నష్టపోయిన మత్స్యకారులు, చేనేత కళాకారుల కోసం 50 కేజీల బియ్యం, వంట నూనె, కందిపప్పు, ఉల్లిపాయలు తదితర నిత్యావసర సరుకులను పంపిణీ చేయడం ప్రారంభమైందని చెప్పారు. ఇది చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య సూచనల మేరకు జరుగుతోందని వివరించారు.ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే మాలకొండయ్యలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జనసేన నాయకులు ఆర్.కే. నాయుడు, తోట అశోక్ చక్రవర్తి, ఐటీ కోఆర్డినేటర్ భూపతి మనోజ్ కుమార్ పాల్గొన్నారు.

# వందేమాతరం 150 వసంతాల వేడుకలు







గిద్దలూరు, మేజర్‌న్యూస్: స్వాతంత్ర్య ఉద్యమంలో భాగంగా 150 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా బంకించంద్రచటర్జీ రాసిన వందేమాతరం గీతాన్ని ప్రతిష్టగా తీసుకొని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశానుసారం ఎంతో ఉద్వేగంగా పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆలాపించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, గిద్దలూరు మండల విద్యాశాఖ అధికారి పోలా నాగభూషణ్ రెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ముత్తుముల క్రిష్ణ కిషోర్ రెడ్డి స్వాతంత్ర్య ఉద్య మనాటి విషయాలను, సంఘటనలను తెలియజేశారు. ఈ సందర్భంగా బంకించంద్ర ఛటర్జీ చిత్రపటానికి పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిజేపీ నాయకులు పిడతల రమేష్ రెడ్డి, కౌన్సిలర్‌లు గడ్డం భాస్కర్ రెడ్డి, లొక్కు రమేష్, సొసైటీ బ్యాంక్ చైర్మన్ దుత్తా బాలీశ్వరయ్య, 5వవార్డ్ టిడిపి ఇన్చార్జి జిల్లెల సంపత్ కుమార్ రెడ్డి, పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ బాలునాయక్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**వందేమాతరంకు 150 వసంతాలు**

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: వందేమాతరం రచించి గీతాలాపన చేసి 150వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం మండల బిజెపి అధ్యక్షుడు ఇండ్ల వెంకటసత్యం అధ్వర్యంలో వందేమాతరం వేడుకలు స్థానిక మండల కార్యాలయాల సముదాయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వందేమాతరం గీతం ఆలపించి అనంతరం చిన్నారులచే జాతీయజెండా పట్టుకుని అధికారులు ప్రజాప్రతినిధులు నాయకులు ప్రదర్శన నిర్వహించారు. ఈకార్యక్రమంలో మండల తహ శీల్దార్ యస్.యం.హుస్సేన్,యంపీడిఓ ప్రతాప్ రెడ్డి,ఎంఇఓ జె.ప్రసాదరావు, డిప్యూటీ ఎంపిడిఒ రమణయ్య,పంచాయతీ కార్యదర్శి బ్రహ్మానందరెడ్డి, మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరి రమేష్, మండల బిజెపి అధ్యక్షుడు ఇండ్లసత్యం, నాయకులు మన్నేపల్లి శ్రీనివాసులు, గ్రంధి హేమసుందరం, పాలకొల్లు వెంకటరెడ్డి, గుంటిమడుగు శ్రీనివాస వర్మ, మన్నేపల్లి మహేంద్ర, రేనాటి వెంకటేశ్వర్లు, ఇండ్ల రామకృష్ణ, మండల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

**మార్మోగిన వందేమాతర గీతాలాపన**

కొమరోలు, మేజర్‌న్యూస్: భారత ప్రభుత్వం ఆదేశాల మేరకు వందేమాతర గీతం 150 సంవత్సరాలు అయిన సందర్భంగా మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, బహిరంగ ప్రదేశాలలో మండలంలో అన్ని ప్రదేశాలలో శుక్రవారం వందేమాతర గీతాలపన మార్మోగింది. ఈ సందర్భంగా స్థానిక ఎంపీడీవో ఎస్ సత్యం, తాసిల్దార్ డి భాగ్యలక్ష్మి, ఎస్సై జె నాగరాజు సిబ్బందిని అప్రమత్తం చేసి అన్ని శాఖల అధికారులను, అన్ని గ్రామ పంచాయతీలలో సచివాలయాల సిబ్బందిని, ప్రజా ప్రతినిధులను, మండల ప్రజలను వందేమాతర గీతాలాపన కార్యక్రమంలో భాగస్వాములు అయ్యేవిధంగా ఆదేశాలిచ్చి సామూహికంగా వందేమాతర గీతాలాపన చేసేలా చర్యలు తీసుకోవడం జరిగింది. కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ వెంకటయ్య, డిప్యూటీ ఎంపీడీవో జెసి చెన్నారావు, ఎంఈఓలు వెంకటేశ్వర్లు, వెంకట రత్నం, అన్ని శాఖల అధికారులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపల్‌లు, ప్రజా ప్రతి నిధులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, విద్యార్థులు, ప్రజలు, అందరూ సామూహికంగా, స్వచ్ఛందంగా పాల్గొని వందేమాతరం గీతాన్ని మండలంలో మార్మోగించడం జరిగింది.

## ఘనంగా కూటమి ఆధ్వర్యంలో 150 ఏళ్ల వందేమాతరం సంబరాలు

పొదిలి, మేజర్‌న్యూస్: బకించంద్ర చటర్జీ రచించిన వందేమాతరం గేయం 150 సంవత్సరాలు అయిన సందర్భాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఎన్ డి ఏ కూటమి ఆధ్వర్యంలో వందేమాతరం 150 ఏళ్ల సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు వందేమాతరం నినాదాలు చేస్తూ స్థానిక పెద్ద బస్టాండు సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి వందేమాతరం గేయాన్ని ఆలపించారు.




అనంతరం ఎన్డీఏ కూటమి నాయకులు మాట్లాడారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, జిల్లా బిజెపి అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి, జిల్లా ప్రధాన కార్యదర్శి జే వినారాయణ,బిజెపి సీనియర్ నాయకులు మాగుఖూరి రామయ్య, బిజెపి పొదిలి మండల ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఖాదర్ బాషా, మాజీ బిజెపి మండల అధ్యక్షులు సూరెడ్డి శ్రీనివాసరెడ్డి,టిడిపి నియోజకవర్గం నాయకులు సోమిశెట్టి శ్రీదేవి, ఎస్.కె మెహ్రూన్నీసా, బిజెపి మైనారిటీ మండల ప్రధాన కార్యదర్శి షేక్ రఫీ, నూతక్కి నాగేశ్వరరావు, ఆకుపాటి లక్ష్మణ్, షేక్ భాష, జనసేన నాయకులు జి.భార్గవ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో అన్నిరంగాల అభివృద్ధి :ఎమ్మెల్యే ఉగ్ర



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ నాయకత్వంలోని టిడిపి జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం అన్నిరంగాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చి ప్రజలకు సేవలు అందిస్తున్నట్లు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. గురువారం రాత్రి మండలంలోని సి.నాగులవరం గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామీణ వైద్యశాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి ప్రజాసంక్షేమం లక్ష్యంగా కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందిస్తున్నట్లు అదేవిధంగా ప్రజలకు అందుబాటులో ఉండేలా గ్రామీణ వైద్యశాలను నిర్మించి నిరంతరం వైద్యసిబ్బంది అందుబాటులో ఉండి అవసరమైన మందులను పంపిణీచేసి ఉచిత వైద్యసేవలు అందించడానికి వైద్యశాలను నిర్మించినట్లు ప్రజలు సద్వినియోగం చేసుకుని ఆరోగ్యవంతంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట నాయకులు బొబ్బూరి రమేష్, డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, మన్నేపల్లి శ్రీనివాసులు, యన్.సి.మాలకొండయ్య, ఏ.రామకృష్ణంరాజు, గుంటిమడుగు శ్రీనివాసవర్మ, పి.గురుకృష్ణ, స్థానిక నాయకులు, అధికారులు వైద్యసిబ్బంది ఉన్నారు.



## మంత్రి నిమ్మలకు సిపిఎం నేతల వినతి

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: వెలుగొండ ప్రాజెక్టు పనుల పురోగతిని పరిశీలించడం కోసం వచ్చిన భారీ నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుని కలిసి సిపిఎం ప్రతినిధి బృందం వినతి పత్రాలు అందజేయడం జరిగింది. మంత్రిని కలిసిన వారిలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దగ్గుపాటి సోమయ్య, సిపిఎం దోర్నాల మండల నాయకులు దుర్గంపూడి తిరుపతిరెడ్డి, పెద్దారవీడు మండల సిపిఎం నాయకులు దొడ్డ సుబ్బారెడ్డి, కుల వ్యవక్ష వ్యతిరేక పోరాట సంఘం మార్కాపురం నాయకులు జనుమాల నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## 9న శంకర ఆసుపత్రి మెడికల్ క్యాంపు

సంతమాగులూరు మేజర్ న్యూస్: ఈనెల 9న ఉదయం 10 గంటలకు అద్దంకిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో పెదకాకాని శంకర కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో విద్యుత్ శాఖ మాత్యులు గొట్టిపాటి రవికుమార్ సహకారంతో కంటి సమస్యలకు సంబంధించి మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు సంతమాగులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తేలప్రోలు రమేష్ బాబు తెలిపారు. మండలంలో కంటి సమస్యలతో ఇబ్బంది పడుతున్న వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన తెలిపారు.



## ఆర్టీసీ బస్టాండ్ స్థలాన్ని పరిశీలించిన మంత్రి నిమ్మల రామానాయుడు

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పెద్ద దోర్నాల మండలం కొత్తూరు గ్రామం వద్ద పులసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు, టన్నల్ (సొరంగము) పనులను శుక్రవారం పరిశీలించి ఇంజనీరింగ్ అధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించి తిరిగి వెళుతున్న సమయంలో దోర్నాల మండలం లోనిగ్రామాల ప్రజలు మంత్రికారును అడ్డుకొని దోర్నాలలో ఉన్న ఆర్టీసీ బస్టాండ్ స్థలము ఉన్నది. బస్టాండ్ లేక అనేక మంది యాత్రికులు.ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ఆర్టీసీ బస్టాండును నిర్మించేందుకు నిధులు కేటాయించి నిర్మాణం చేపట్టాలని మంత్రి నిమ్మల రామానాయుడు. ఎర్రగొండపాలెం టిడిపి ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబును ప్రజలు కోరగా దోర్నాల్లో నడిబొడ్డున ఉన్న ఆర్టీసీ బస్టాండ్ స్థలాన్ని మంత్రి ఎరిక్షన్ బాబు పరిశీలించారు. బస్టాండు నిర్మాణం కోసం సీఎం దృష్టికి తీసుకువెళ్లి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆర్టీసీ బస్టాండ్ను నిర్మించాలంటూ మంత్రికి మాజీ ఎంపీపీ వేదాంత ప్రభాకర్ తంగిరాల రామిరెడ్డి ( సాయిరాం) వై మల్లారెడ్డి చిట్యాల కాశిరెడ్డి ప్రజలు తదితరులు వినత పత్రాన్ని అందజేశారు.

## క్రిటికల్ కేర్ ఆస్పత్రి నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కొండయ్య



చీరాల మేజర్‌న్యూస్: చీరాల ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో నూతనంగా ప్రభుత్వ నిధులతో నిర్మించబోతున్న 50 పడకల క్రిటికల్ కేర్ యూనిట్ హాస్పిటల్ పనులను శుక్రవారం చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య పరిశీలించారు. విజయవాడ, హైదరాబాద్ మహానగరాలకు అత్యవసర వైద్యం కోసం వెళ్లకుండా చీరాలలోనే 50 పడకల క్రిటికల్ కేర్ ఆస్పత్రి నిర్మాణం జరగటం చీరాల ప్రజలు అదృష్టంగా భావిస్తున్నారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఐదు క్రిటికల్ ఆస్పత్రులు మంజూరు కాగా వాటిలో చీరాలకు ఒక క్రిటికల్ కేర్ ఆస్పత్రి మంజూరు అయిందని నిర్మాణ పనులు ఎంతో శరవేగంగా జరుగుతున్నాయని త్వరలోనే ఆస్పత్రి ప్రారంభం జరుగుతుందని ఎమ్మెల్యే కొండయ్య అన్నారు. చీరాల నియోజకవర్గ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చీరాల తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్రనాథ్, హాస్పిటల్స్ సిబ్బంది కూటమి నాయకులు తదితరులు

## చంద్రబాబు పాలనలో వెలుగులు

### టిడిపి మండల అధ్యక్షుడు బొల్లా నరసింహారావు



పామూరు, మేజర్‌న్యూస్: ప్రజల అంచనాలకు తగ్గట్లుగా టిడిపి ప్రభుత్వం ముందుకు సాగుతుందని టిడిపి మండల అధ్యక్షుడు బొల్లా నరసింహారావు అన్నారు. పట్టణంలోని బాలేరాంతు సాహెబ్ ఇంటి వద్ద 267, 268 బూత్‌ల పరిధిలో కుటుంబ సాధికారిక సభ్యుల సమావేశం శుక్రవారం జరిగింది. 267 బూత్ ఇంఛార్జీ మండల టిడిపి ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ గౌస్, 268 బూత్ ఇంఛార్జీ సలాంఖాజా మోదీన్ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మండల టిడిపి అధ్యక్షుడు బొల్లా నరసింహారావు మాట్లాడుతూ సీఎం నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలోకి వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు సయ్యద్ అమీర్ బాబు, పట్టణ టిడిపి ఉపాధ్యక్షుడు ఇర్రి కోటిరెడ్డి, క్లస్టర్ ఇంఛార్జీ గుంటుపల్లి శ్రీనివాసులు, మండల టిడిపి మైనార్టీ సెల్ అధ్యక్షుడు రసూల్, మోబిన మోలాలి, పత్తు మస్తాన్, గల్లా చెన్నయ్య, కోడిగుంపల నాయబ్ రసూల్, శ్రీనివాసరాజు, అదంసా సత్తార్, కె ఎస్ ఎస్ సభ్యులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
























### పండుగలా కదిలొచ్చారు

# మెగా ట్రీ ప్లాంటేషన్ సక్సెస్






**ఒకేరోజు ఒంగోలులో 5 వేల మొక్కలు నాటిన వైనం -అంజయ్యరోడ్డులో ప్రారంభించిన మంత్రులు, ప్రజాప్రతినిధులు**

**వేలాదిగా భాగస్వాములైన విద్యార్థిని, విద్యార్థులు -ఎమ్మెల్యే దామచర్ల సంకల్పానికి సర్వత్రా మద్దతు**

ఒంగోలు కార్పొరేషన్, మేజర్‌న్యూస్: చినుకు చినుకు కలిసి సంద్రంలా మారినట్లు.. ఒంగోలు నగరంలో చేపట్టిన మోగా ట్రీ ప్లాంటేషన్‌ను విజయంతం చేసేందుకు ఊరూవాడ కదిలొచ్చింది. ఒంగోలు నగరంలో ఒకే రోజు 5 వేల మొక్కలు నాటాలనే ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ మొక్కవోని సంకల్పంలో అందరూ భాగస్వాములై మద్దతుగా నిలిచారు. మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు, జిల్లా అధికారులు పాలుపంచుకున్నారు. వేలాది మంది విద్యార్థులు మెగా ట్రీ ప్లాంటేషన్‌లో ఉత్సాహంగా పాల్గొన్నారు. మొక్కను నాటి, నాటిన ఆ మొక్కపై వారి పేరు చూసుకొని మురిసిపోయారు. ఒక విద్యార్థి-ఒక మొక్క అనే నినాదంతో పాల్గొనేందుకు నగరంలోని పది డిగ్రీ, ఇంజనీరింగ్ కళాశాలల నుంచి విద్యార్థులు తరలివచ్చారు. రికార్డు స్థాయిలో చేపట్టిన మెగా ట్రీ ప్లాంటేషన్ అందరి భాగస్వామ్యంతో పండుగ వాతావరణంలో విజయవంతమైంది. కార్యక్రమానికి విద్యార్థిని, విద్యార్థులు ప్రధాన ఆకర్షణగా నిలిచారు.









### అంజయ్య రోడ్డులో ప్రారంభం

'స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర'లో భాగంగా గ్రీన్ ఒంగోలు సాధన దిశగా ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ సారధ్యంలో ఒంగోలు నగరపాలకసంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం మెగా ట్రీ ప్లాంటేషన్ జరిగింది. ఒకే రోజు నగరంలోని 8 ప్రధాన రహదారుల వెంట 5 వేల మొక్కలు నాటారు. అంజయ్యరోడ్డులో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి, జిల్లా కలెక్టర్ పి రాజాబాబు, ఎస్పీ హర్షవర్ధన్‌రాజు, జాయింట్ కలెక్టర్ రోణంకి గోపాలకృష్ణ, ఎమ్మెల్యేలు ముత్తుముల అశోక్‌రెడ్డి, బిఎన్ విజయకుమార్, దర్శి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, పిడిసిపి బ్యాంకు చైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్య, ఒడా చైర్మన్ షేక్ రియాజ్, ఎఎంసి చైర్మన్ రాచగర్ల వెంకట్రావు, నగర మేయర్ గంగాడ సుజాతలు ప్రారంభించారు. పర్యావరణాన్ని కాపాడుకోవడంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని జిల్లా ఇంచార్జి మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి పిలుపునిచ్చారు. స్వరాంధ్ర, స్వచ్ఛఆంధ్రలో భాగంగా పచ్చదనానికి, పారిశుధ్యానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు మాట్లాడుతూ ఒకే రోజు నగరంలో ఐదు వేల మొక్కలు నాటడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. 10 కాలేజీలకు చెందిన విద్యార్థులు ఈ మొక్కల పర్యవేక్షణ బాధ్యతను తీసుకున్నారని తెలిపారు. భవిష్యత్త్ తరాల కోసం ఈ కార్యక్రమాన్ని చేపట్టామని చెప్పారు. మంగమూరు రోడ్డులోని రత్నదీప్ వద్ద ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు మామిడి, జామ, సపోట, దానిమ్మ వంటి 2 వేల పండ్ల మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నగరపాలకసంస్థ కమిషనర్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ హరిత ఒంగోలు లక్ష్యానికి చేరుకోవడానికి ఈ కార్యక్రమం ఒక ముందడుగు అన్నారు. మొక్కల సంరక్షణ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశామని తెలిపారు. ట్రీ గార్డులు ఏర్పాటు చేసి, మొక్కలకు నీరు పోసే బాధ్యతను కార్పొరేషన్ సిబ్బంది పర్యవేక్షిస్తారని తెలియజేశారు.
























# అరగంటలో ఆరు ప్రాణాలు

## తప్పించుకున్న బస్సు గూడ్స్ వాన్ వేగం విరుచుకుపడింది!

## అధిక వేగం కారణంగా రోడ్డు ప్రమాదం

## 8 మంది ప్రయాణికులు, బస్ డ్రైవర్ స్వల్ప గాయాలు

## వ్యాన్ డ్రైవర్ పరిస్థితి విషమం



పామూరు, మేజర్ న్యూస్ : మండల పరిధిలో శుక్రవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదం ప్రాణాలను ఉరితీయించింది. ఎదురుగా దూసుకొచ్చిన గూడ్స్ వాన్ అదుపు తప్పి ఆర్టీసీ బస్సును ఢీకొట్టడంతో ఎనిమిది మంది ప్రయాణికులు, బస్ డ్రైవర్ స్వల్పంగా గాయపడగా వాన్ డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డాడు. క్షణాల్లో జరిగిన ఈ ఘటనతో ప్రయాణికులు కేకలు వేస్తూ బస్సు నుంచి బయటకు దూకారు. కనిగిరి ఆర్టీసీ డిపోకు చెందిన బస్సు సాయంత్రం పామూరు నుండి కనిగిరి వెళ్తుండగా రావిగుంటపల్లి భూమిరెడ్డి పల్లి గ్రామాల మధ్య 565 జాతీయ రహదారిపై ఎదురుగా వచ్చిన గూడ్స్ వాన్ అధిక వేగంతో దూసుకొచ్చి బస్సును బలంగా ఢీకొట్టింది. ఢీ కొట్టిన తీవ్రతకు వాన్ ముందు భాగం పూర్తిగా నుజ్జునుజ్జయింది. బస్సులో ఉన్న ఏడుగురు ప్రయాణికులు తలకు, కాళ్లకు, భుజాలకు గాయాలు పొందగా, వాన్ డ్రైవర్‌కి మాత్రం తీవ్రమైన గాయాలు అయ్యాయి.అప్రమత్తమైన డ్రైవర్ చాకచక్యంతో బస్సును కాస్త పక్కకు తిప్పడం వల్ల పెద్ద ప్రాణనష్టం తప్పిందని ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. గాయపడిన వారిని స్థానికులు ,పోలీసులు 108 అంబులెన్స్‌లో పామూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వాన్ డ్రైవర్ పరిస్థితి విషమంగా ఉండటంతో ఒంగోలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం.వాన్ డ్రైవర్ అధిక వేగమే ప్రమాదానికి కారణమని ప్రాథమిక విచారణలో తేలింది. కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నామని ఎస్ఐ కిషోర్ బాబు తెలిపారు.

# పింఛనుదారులు లైఫ్ సర్టిఫికెట్లను జీవన్ ప్రమాణ్ యాప్ ద్వారా సమర్పించాలి

## – ఎస్‌బిఐ రీజనల్ మేనేజర్ వెల్లంకి శ్రీనివాసరావు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : పింఛనుదారులు లైఫ్ సర్టికెట్లు సమర్పించడానికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఒంగోలు రీజియన్ పరిధిలో విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసిందని బ్యాంక్ ఒంగోలు రీజనల్ మేనేజర్ వెల్లంకి శ్రీనివాస రావు తెలిపారు. పింఛనుదారులు తమ లైఫ్ సర్టిఫికెట్లను జీవన్ ప్రమాణ్ యాప్ ద్వారా సమర్పించాలని సూచించారు. ఆధార్‌తో లింక్ అయిన స్మార్ట్ ఫోన్ ద్వారా పింఛనుదారులు సులభంగా తమ ఇంటి వద్ద నుంచే జీవన్ ప్రమాణ్ యాప్ ద్వారా లైఫ్ సర్టిఫికెట్ సమర్పించవచ్చని పేర్కొన్నారు. లైఫ్ సర్టిఫికెట్ సమర్పించిన తర్వాత పింఛన్ దారుల సెల్ నంబర్ కు మెసేజ్ ద్వారా సమాచారం అందుతుందన్నారు. పింఛనుదారుల సౌకర్యార్థం ఎస్బీఐ అన్ని శాఖల వద్ద జీవన్ ప్రమాణ్ యాప్ ద్వారా లైఫ్ సర్టిఫికెట్ల సమర్పణకు సంబంధించి సహాయం అందించడానికి తగు ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. పింఛనుదారలు భౌతికంగా లైఫ్ సర్టిఫికెట్ సమర్పించినా తమ శాఖలలో ఆమోదించడం జరుగుతుందన్నారు. తగు భద్రత, సౌకర్యం దృష్ట్యా పింఛన్ దారులు జీవన్ ప్రమాణ్ యాప్ ద్వారా లైఫ్ సర్టిఫికెట్ సమర్పించాలని సూచించడం జరుగుతోందన్నారు. 80 సంవత్సరాల పైబడిన వారు, ఆనారోగ్యంతో ఉన్న వారు సులభంగా జీవన్ ప్రమాణ్ యాప్ ద్వారా తమ లైఫ్ సర్టిఫికెట్ సమర్పించవచ్చని పేర్కొన్నారు. ఎస్బీఐలో ఖాతా కలిగిన పింఛన్ దారులు తమకు అందుబాటులో ఉన్న ఏ బ్రాంచికి అయినా వెళ్లి జీవన్ ప్రమాణ్ యాప్ ద్వారా లైఫ్ సర్టిఫికెట్ ఇవ్వవచ్చన్నారు. పింఛన్ దారులు సులభంగా లైఫ్ సర్టిఫికెట్ అందజేయడానికి కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.





# చట్టం అమలులో కఠినుడు భీమానాయక్ ఆదర్శం

## ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి

పామూరు, మేజర్‌న్యూస్: పోలీసు అధికారి అంటే ప్రజలు భయపడే వ్యక్తి కాదు భరోసా కలిగించే వ్యక్తి కావాలి. అలాంటి విశ్వాసాన్ని ప్రజల్లో నింపిన అధికారి సిఐ భీమా నాయక్ అని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. పామూరు సర్కిల్ సీఐ ఎం.భీమా నాయక్ గుంటూరు విఆర్ విభాగానికి బదిలీపై వెళ్ళిన సందర్భంగా శుక్రవారం రాత్రి పట్టణంలోని అనిల్ గార్డెన్స్‌లో జరిగిన ఘన సన్మాన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. చట్టం అమలులో కఠినత చూపుతూనే మానవత్వంతో ప్రతి సమస్యను పరిష్కరించిన భీమా నాయక్ నిజమైన ప్రజాధికారి. ఆయన సేవల్లో క్రమశిక్షణతో పాటు మానవతా హృదయం మెరిసింది. పామూరు ప్రజలకు అందించిన సేవలు మరపురానివి. ఇలాంటి అధికారులు ఉన్నప్పుడే పోలీసు శాఖపై ప్రజలకు గౌరవం పెరుగుతుంది అని ఎమ్మెల్యే ఉగ్ర అన్నారు. ప్రజల మనసులు గెలుచుకున్న అధికారి భీమా నాయక్ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాల్లో వెలుగొందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు. ఆయనకు శాలువా కప్పి, స్మృతిచిహ్నం అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి సాయి ఈశ్వర్ ప్రశాంత్, సీఐ మాకినేని, ఎస్సై టి.కిషోర్ బాబు, పువ్వాడి వెంకటేశ్వర్లు, బొల్లా నరసింహారావు, యారవ రమ శ్రీనివాస్, సయ్యద్ అమీర్ బాబు, పువ్వాడి వెంకటేశ్వర్లు (బిల్డర్), పందిటి హరీష్, పోలీసు అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రముఖులు హాజరయ్యారు.





# మండల టిడిపి, అనుబంధ కమిటీల నియామకం

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: శుక్రవారం స్థానిక మండల టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి ఆదేశాలమేరకు మండల టిడిపి కమిటీ అదేవిధంగా మండల తెలుగురైతు, మండల ఐటీడీపీ, మండల ఎస్టీసెల్ కమిటీలను మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరి రమేష్, ప్రభుత్వ కనీసవేతనాల సలహామండలి సభ్యులు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య ప్రకటించారు. ఈ సందర్భంగా మండల టిడిపి అధ్యక్షుడుగా గతంలో ప్రకటించిన బొబ్బూరి రమేష్, ఉపాధ్యక్షుడు బత్తుల శ్రీనివాసులు, ప్రధానకార్యదర్శి గుజ్జుల తిరపతయ్య, కార్యనిర్వాహక కార్యదర్శులు గెనుపుల శ్రీనివాసులురెడ్డి, బొర్రాజు పెదనారాయణ, కుక్కా తిరపతయ్య, కార్యదర్శులు గల్లా చెన్నయ్య, పోకల మాల్యాద్రి, బండారు రవి కోశాధికారి కేశనపల్లి యేసుదాసును నియమించారు. మండల తెలుగు రైతు అధ్యక్షుడుగా మిరియం మల్లికార్జున, ఉపాధ్యక్షుడు గజ్జలకోటిరెడ్డి, ప్రధానకార్యదర్శి కోటగిరి శ్రీనివాసులు, కార్యనిర్వాహక కార్యదర్శులు వల్లపుశెట్టి వెంకటనారాయణ, యారవ తిరపతయ్య, మితికేల సత్యనారాయణ,కార్యదర్శులు గడ్డం సుబ్బారెడ్డి, ముప్పాళ్ల వెంకటనారాయణ, బండారు వెంకటరామయ్యలను నియమిస్తూ ప్రకటించారు. మండల ఐటీడీపీ అధ్యక్షుడుగా చింతం నాగభూషణం, ఉపాధ్యక్షులు రేనాటి సుభాష్, మెన్నుల వెంకటరమణయ్య, ప్రధానకార్యదర్శి దేవండ్ల భరత్ రాజు, కార్యనిర్వాహక కార్యదర్శులు పావలి సురేష్, సయ్యద్ నాయబ్, టి.సురేంద్ర, కార్యదర్శులు షేక్ ఖాదర్ బాషా, బత్తుల గిరి, షేక్ టౌపిక్ ఉమర్‌లను ప్రకటించారు. మండల టిడిపి ఎస్టీసెల్ అధ్యక్షుడుగా గాయపు వెంకటస్వామి, ఉపాధ్యక్షులు శ్రీరాంకొండయ్య,ఉబ్బరపు శ్రీనివాసులు, ప్రధానకార్యదర్శి గాయపు పిచ్చయ్య, కార్యనిర్వాహక కార్యదర్శులు జగన్నాథం నాగరాజు, జె.నారాయణ, ఉదయగిరి కిష్టయ్య, కార్యదర్శులు రాగిపుల్లయ్య, సవరం రాజేష్, గాయపు తిరపతయ్యలను నియమిస్తూ ప్రకటించారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన కమిటీల కార్యవర్గ సభ్యులను పలువురు నాయకులు సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# బీసీ హాస్టల్లో స్పృహ తప్పిన విద్యార్థులు

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని జరుగుమల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉదయం 9 గంటల సమయంలో పాఠశాలల్లో ప్రతిజ్ఞ చేసే సమయంలో పూర్తిచేసుకుని తరగతి గదులకు వెళ్లే క్రమంలో బీసీ హాస్టల్ నుంచి ఐదుగురు విద్యార్థులు స్పృహతప్పి కిందకు పడిపోవడంతో కంగారుతో ఐఈ కోఆర్డినేటర్ సంజీవరావు ఆ విద్యార్థులను దగ్గర్లో ఉన్న ఆర్.ఎం.పి వైద్యశాలకు తరలించగా అక్కడ బెడ్లు చాలకపోవడంతో దగ్గర్లో ఉన్న ప్రభుత్వ వైద్యశాలకు తీసుకువెళ్లారు. అప్పటికే అందుబాటులో ఉన్న వైద్యాధికారి కావ్య ఆ విద్యార్థులను వైద్య పరీక్షలు చేయించారు. విద్యార్థులు కొంతమంది సక్రమంగా హాస్టల్లో తినకపోవడం వల్ల విద్యార్థులకు కళ్ళు తిరిగిల పడిపోవడం సహజమన్నారు. పడిపోవడం అయినప్పటికీ హాస్టల్ వార్డెన్ కుకింగ్ నిర్వాహకులను పిలిపించి వాళ్లని మెనూ ప్రకారం పెడుతున్నారా లేదా అని ప్రశ్నించారు. కొంతమంది



పిల్లలు చాలిచాలనంతగా తిని వెళ్తున్నారని వార్డెన్ వైద్యాధికారికి సమాధానం ఇచ్చారు. దీంతో వైద్య అధికారి విద్యార్థులతో మాట్లాడుతూ కడుపు నిండగా తినాలని చెప్పడం జరిగింది అయితే ఇకనుంచి హాస్టల్లో తనిఖీలు ఉంటాయని కాచి చల్లార్చినీటి విద్యార్థులకు అందించాలని హాస్టల్ వార్డెన్‌కు సూచించారు. తమ పిల్లలు కళ్ళు తిరిగి పడ్డారని సమాచారం అందుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు వైద్యశాలలో చేరుకుని కోరుకునే ఉన్న తమ పిల్లల్ని చూసి శాంతించారు. ఈ పిల్లలు 9వ తరగతి ఏడవ తరగతి చదువుకునే విద్యార్థులని గుర్తించడం జరిగిందన్నారు వీరిని కిశోర బాలికలు యుక్త వయసులో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి సూచించినట్టు వైద్యాధికారి కావ్య తెలిపారు. బీసీ హాస్టల్‌ను సహాయ సంచాలకులు దయా కర్ స్పృహ తప్పిన విద్యార్థులు ఎలాఉన్నారని అడిగి తెలుసుకున్నారు.

# తుపాన్ ప్రభావంలో అగ్నిమాపక సేవలు అద్భుతం





సూర్య ప్రతినిధి బాపట్ల, మేజర్‌న్యూస్: తమ ప్రాణాలను పణంగా పెట్టి ప్రజల ప్రాణాలు కాపాడే అగ్నిమాపక శాఖ సిబ్బంది యోధులేనని జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖల మంత్రి కొలుసు పార్థసారధి అన్నారు. చీరాల పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదురుగా రెండు కోట్లతో నిర్మించనున్న విపత్తుల నిర్వహణ అగ్నిమాపక కేంద్రం కార్యాలయం నిర్మాణానికి శుక్రవారం మంత్రి శుక్రవారం భూమి పూజ చేశారు. నిర్మాణ పనులకు సంబంధించిన శిలాఫలకాన్ని మంత్రి ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో అతిథులు ప్రసంగించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి గృహనిర్మాణ సమాచారశాఖ మంత్రి కొలుసు పార్థసారధి మాట్లాడుతూ విపత్తు సమయాలలో అగ్నిమాపక సిబ్బంది సేవలు అభినందనీయమని అన్నారు. మొంథా తుపాను ప్రభావం దాటికి దెబ్బతిన్న ప్రాంతాలలో అగ్నిమాపక శాఖ సిబ్బంది రాత్రి పగలు కష్టపడి విశేషంగా సేవలందించారన్నారు. సాధారణ ప్రజలు ఎవరూ చేరుకోలేని ప్రమాదకర ప్రాంతాలలోకి వెళ్లి ప్రజలను రక్షించారన్నారు. గుండ్లకమ్మ నది ఉధృతి ప్రవాహంతో వరదలో చిక్కుకుపోయిన వారిని సైతం కాపాడి ప్రాణాలు రక్షించారన్నారు. విపత్తు పరిస్థితులలోను అగ్నిమాపక సిబ్బంది అందించిన సేవలు మరువలేనివని మంత్రి చెప్పారు. ప్రజలలో స్ఫూర్తి నింపిన గీతాన్ని నేటి యువతరానికి నేర్పాలన్నారు. ముఖ్యంగా విద్యార్థుల్లో జాతీయ భావం పెంపొందించేందుకు పాఠశాలలన్నింటిలో వందేమాతరం గీతాన్ని ప్రతిరోజు పాడించాలన్నారు. ప్రపంచవ్యాప్తంగా అత్యంత ప్రాచుర్యం పొందిన గీతాలలో వందేమాతర గేయం ఒకటి అని వివరించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ మాట్లాడుతూ మొంథా తుపానులో అగ్నిమాపక శాఖ పగలు రాత్రి తేడా లేకుండా మంచి సేవలందించారని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. బాపట్ల జిల్లా ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ఏపిలో డబుల్ ఇంజన్ సర్కార్ పాలనలో బాపట్ల జిల్లా అభివృద్ధి పట్టాలపై పయనిస్తుందని బాపట్ల పార్లమెంట్ సభ్యులు, పానెల్ స్పీకర్, హోం వ్యవహారాల స్టాండింగ్ కమిటీ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ చెప్పారు. జిల్లాలో వివిధ రంగాల అభివృద్ధికి కేంద్రం నుంచి రూ.6,600 కోట్ల నిధులు మంజూరు చేయించామన్నారు. చీరాల శాసన సభ్యులు మద్దులూరి మాలకొండయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పాలనలో చీరాల నియోజక వర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని చీరాల శాసనసభ్యులు ఎం ఎం కొండయ్య తెలిపారు. తుపాను విపత్తు సమయాలలో అగ్నిమాపక శాఖ సిబ్బంది సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో అగ్ని మాపక శాఖ ప్రాంతీయ అధికారి ఎంఎ జిలాని, ఆర్డీవో టి.చంద్రశేఖర్, డివిజనల్ అధికారి వినయ్ కుమార్, చేనేత కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ సజ్జా హేమలత, చీరాల నియోజకవర్గ టీడీపీ అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్ర నాథ్ చీరాల పురపాలక సంఘం చైర్మన్ మించాల సాంబశివరావు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాజెక్టుల నిర్మాణాలకు రూ.6600 కోట్ల నిధులు: ఎంపి




సూర్య ప్రతినిధి బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో వివిధ ప్రాజెక్టు నిర్మాణాల ఏర్పాట్లకు కేంద్రం ప్రభుత్వం నుండి రూ. 6600 కోట్లు నిధులు తీసుకురావడం జరిగిందని పార్లమెంట్ సభ్యులు మరియు లోక్ సభ ప్యానల్ స్పీకర్ తెన్నేటి కృష్ణ ప్రసాద్ తెలిపారు. శుక్రవారం బాపట్ల మండలం గుడిపూడి గ్రామం నందు రూ.2 కోట్లు నాబార్డు నిధులతో 3 కిమి పంచాయతీ రాజ్ ద్వారా నిర్మాణం చేపట్టే రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే నరేంద్ర వర్మ తో కలిసి యంపీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూబాపట్ల పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో వివిధ రకాల ప్రాజెక్టుల నిర్మాణాల ఏర్పాటు కు కేంద్ర ప్రభుత్వం నుండి రూ. 6600 కోట్లు తీసుకొచ్చి రైల్వే, యన్ హైవే,ఆక్వా ప్రాజెక్టుల నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో పర్యాటక అభివృద్ధికి సంబంధించి రూ. 95.52 కోట్లతో సూర్యలంక బీచ్ ప్రాంతంలో వివిధ రకాల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ రోడ్డు నిర్మాణం వల్ల ఏత్తూరు గుడిపూడి, యత్రావారి పాలెం, కర్లపాలెం గ్రామస్తులకు చాలా ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వేగేశానరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ మాట్లాడుతూ బాపట్ల అసెంబ్లీ నియోజకవర్గాన్ని ప్రగతి పథం లో నడిపించడానికి అందరం కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ప్రగతిలో రహదారులు చాలా కీలకమన్నారు. బాపట్ల నియోజకవర్గ పరిధిలో రోడ్లు నిర్మాణాలకు సంబంధించి రోడ్లు భవనాల శాఖ మంత్రి గారితో మాట్లాడి రూ. 14.75 కోట్లు నిధులు తీసుకురావడం జరిగిందని తెలిపారు. రెండు కోట్ల నాబార్డు నిధులతో గుడిపూడి, యత్రావారి పాలెంవరకు తారు రోడ్డు నిర్మాణ పనులు రెండు నెలలు పూర్తవుతాయని, ఈ రోడ్డు నిర్మాణంతో ఈ ప్రాంత రైతులకు ప్రజలకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఎంపీ గారి కృషితో బాపట్ల అసెంబ్లీ నియోజకవర్గ పరిధి లో పర్యాటక రంగం అభివృద్ధి చేయడానికి 95.52 కోట్లు నిధులు రావడం జరిగిందని తెలిపారు. ఎంపీ గ్రాంట్ నుండి ఎక్కువ నిధులు బాపట్ల నియోజకవర్గ అభివృద్ధికి అందజేయాలని ఈ సందర్భంగా ఎంపీ గారికి సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ శాఖ అధికారులు గ్రామ సర్పంచ్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# శతాబ్ది ఉత్సవాలకు శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి మహాస్వామి



బాపట్ల, మేజర్‌న్యూస్:పట్టణంలో ఎస్ ఎన్ పి అగ్రహారంలో వేంచేసి ఉన్న శ్రీ గంగా పార్వత ఒత్తిని సమేత రామలింగేశ్వర స్వామి శతాబ్ది ప్రతిష్ట మహోత్సవానికి శుక్రవారం విచ్చేసిన శ్రీ కంచి కామకోటి పీఠాధిశ్వరులు శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి మహాస్వామి. సందర్భంగా విజయేంద్ర సరస్వతి కి బాపట్ల పట్టణంలో ఘనస్వాగతం లభించింది. అగ్రహారం శివాలయం శత వార్షిక సంబరాలు అంబరాన్ని తాకాయి. పాత బస్టాండ్ నుండి కొత్త బస్టాండ్ వరకు శోభయాత్ర నిర్వహించారు. స్వామి వారు మహా యజ్ఞ కార్యక్రమంలో పాల్గొన్నారు. సందర్భంగా ప్రసంగిస్తూ ప్రతి ప్రాంతం వేతనాథాలతో వర్ధిల్లాలి వేదనాదాలు ప్రతిధ్వనించే ఏ ప్రాంతంలో అయినా సుభిక్షమైన వాతావరణం నెలకొని ఉంటుందని విజయేంద్ర సరస్వతి పేర్కొన్నారు. అసలు వేదాలతోనే మొత్తం సనాతన ధర్మం ఆధారపడి ఉంటుందని చెప్పుకొచ్చారు. మొత్తం విశ్వాన్ని నడిపించగల శక్తి ఒక్క వేదాలకే ఉందన్నారు సందర్భంగా గంగాపార్వత వర్ధిని సమేత రామ లింగేశ్వర స్వామి వారి వార్షికోత్సవ బ్రహ్మోత్స వాల్లో విజయేంద్ర సరస్వతి అనుగ్రహ సంభాషణం చేశారు. పెడదారి పడుతున్న యువతను సన్మార్గం లో నడిపించడంతో పాటు విద్య ప్రమాణాల పెంపు దేశంలో సంస్కృతిక సాంప్రదాయాల పరిరక్షణ కొరవడుతున్న నైతిక మానవీయత విలువల్ని రక్షించే రీతులు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. పురాతన సాహిత్యాన్ని కాపాడడం సంస్కృతి సంప్రదాయాలు గౌరవించడం సనాతన ధర్మానికి కంకణ బద్దులై పనిచేయటం ప్రధాన కర్తవ్యం గా మానవ జన్మ సార్థకత కావాల్సిన అవసరం ఉందన్నారు .తల్లిదండ్రులు బిడ్డలకు సంపద కాదు సమయం సంస్కారం కూడా ఇవ్వాల్సిన అవసరం ఉంది అప్పుడే వారు సన్మార్గంలో నడిచే అవకాశం ఉంటుందని అన్నారు అందరూ ఆచరించాల్సిన అనేక లోక ధర్మాలు ఉన్నా యి అహంభావం పెరిగిన ఈ దేశంలో సేవాభావం పెరగాల్సిన అవసరం ఉందని అభిప్రాయం పడ్డారు. అర్ధ విజ్ఞానం ఆధునిక విజ్ఞానం రెండిటిని కలుపుకుని పోతే ఉపాధి కలుగుతుంది ఉపకారం కలుగుతుందని విజయేంద్ర సరస్వతి అన్నారు.



## నూతన గృహనిర్మాణ భూమి పూజలో జిల్లా ఇంచార్జి మంత్రి కొలుసు పార్థసారధి

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: వేటపాలెం మండలం కొత్తపేట బైపాస్ రోడ్డులోని టీడీపీ పార్టీ కార్యాలయం ఆవరణలో శుక్రవారం చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య నిర్మించుకుంటున్న నూతన గృహ నిర్మాణం కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి గృహ నిర్మాణల సమాచారశాఖ మంత్రి కొలుసు పార్థసారధి పాల్గొన్నారు. కొబ్బరికాయ కొట్టి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య ధర్మపత్ని బాల కొండమ్మ తో కలిసి నూతన గృహనికి శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో చీరాల తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్రనాథ్ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబు ముందస్తు చర్యలతో నష్టాన్ని తగ్గించగలిగాం: మంత్రి



సూర్య ప్రతినిధి మేజర్‌న్యూస్: మొంథా తుపానులో నష్టపోయిన వారందరికీ యుద్ధ ప్రాతిపదికన పరిహారం అందించామని జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖల మంత్రి కొలుసు పార్థసారధి తెలిపారు. చీరాల పర్యటనకు వచ్చిన జిల్లా ఇన్చార్జి మంత్రి శుక్రవారం మీడియాతో మాట్లాడారు. ఎన్నడూ లేని విధంగా తుపానులో అపార నష్టాన్ని నివారించగలిగామని మంత్రి చెప్పారు. 48 గంటల్లోనే పంట నష్టం అంచనాలను సర్వే పూర్తి చేసినట్లు వివరించారు. 13,260 హెక్టార్లలో వరి, మినుము, పత్తి పంటలు దెబ్బతిన్నాయని చెప్పారు. ప్రభుత్వానికి నివేదించామన్నారు. తుపాను దాటికి నిరాశ్రయులైన ప్రజలందరికీ పునరావాసం కల్పించడంతోపాటు నగదు, నిత్యవసర సరుకులు పంపిణీ చేశామన్నారు. 1,343 టన్నుల బియ్యం, 31,490 కిలోల పంచదార, 31,490 నూనె, 31,490 కిలోల ఉల్లిపాయలు, 31,490 కిలోల బంగాళదుంప పంపిణీ చేశామన్నారు. రూ.7.5 కోట్ల విలువచేసే నిత్యవసర వస్తువులను ప్రజలకు పంపిణీ చేశామన్నారు. జిల్లా కలెక్టర్ చేపట్టిన సహాయక చర్యలను ప్రత్యేకంగా ప్రశంసించారు. ఆయన వెంట జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్, బాపట్ల పార్లమెంటు సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్, ఆర్డీవో టి చంద్రశేఖర్, తదితరులు ఉన్నారు.



## దెబ్బతిన్న రహదారులు, పరిశీలించిన ఎంపి తెన్నేటి కృష్ణ ప్రసాద్, కలెక్టర్ వినోద్‌కుమార్

సూర్య ప్రతినిధి బాపట్ల, మేజర్‌న్యూస్: మొంథా తుపాను ప్రభావం దాటికి దెబ్బతిన్న రహదారులు, చప్టాలను తక్షణమే నిర్మించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. చీరాల, వేటపాలెం మండలాలలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, బాపట్ల పార్లమెంటు సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ తో కలిసి శుక్రవారం విస్తృతంగా పర్యటించారుమొంథా తుపాను వరద దాటికి కూలిపోయి, ధ్వంసమైన చప్టాలను పరిశీలించారు. వేటపాలెం మండలం రామాపురం బీచ్ వద్ద కూలిపోయిన చప్టాను కలెక్టర్ పరిశీలించారు. హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి అంచనాల వేయాలని అధికారుల ఆదేశించారు. వాడరేవు కొత్తపేట గ్రామంలో కూలిన చప్టాను, వాడరేవు వద్ద కూలిన చప్టాను, పాపాయిపాలెం బీచ్ వద్ద కూలిన చప్టాను, వాడరేవు కాపోలు గెస్ట్ హౌస్ వద్ద కూలిన చప్టాలను పరిశీలించారు. రామాపురం బీచ్ నుంచి వాడరేవు బీచ్ వరకు వెళ్లే రహదారి ఎనిమిది చోట్ల దెబ్బతిన్నాయని కలెక్టర్ చెప్పారు. రామాపురం వద్ద కూలిన చప్టాను రూ.6.5 లక్షలతో తాత్కాలికంగా మరమ్మతులు చేయవచ్చు న్నారు. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితి రాకుండా హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి రూ.రెండు కోట్ల అంచనాలతో ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపుతామన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల





# ఏడాదిలో వెలిగొండ పూర్తి

**మొదటి పేజీ తరువాయి** ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 30 ఏళ్ల కిందట తను భూమిపూజ చేసిన ఈ ప్రాజెక్టు ఇప్పటికీ పూర్తవ్వకపోవడంపై తీవ్ర ఆవేదన చెందినట్లు రామానాయుడు చెప్పారు. అందు వల్లనే కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వెలిగొండపై ఆయన ప్రత్యేక శ్రద్ధ పెట్టి పనులను పరుగులు తీయిస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలోనే మేమంతా రేయింబవళ్లు శ్రమించి వెలిగొండ పూర్తికి కంకణం కట్టుకున్నామన్నారు. నిర్వాసితులకు రూ.900 కోట్లకు పైగా పరిహారం అందించాల్సి ఉండగా తన ఐదేళ్ల హయాంలో ఒక్కరూపాయి అందించలేదని దుయ్యబట్టారు. నాడు 2014-19లో టిడిపి ప్రభుత్వంలో చంద్రబాబు రూ.1373 కోట్లు నిధులు కేటాయించి రూ.1319 కోట్లు అనగా 96శాతం ఖర్చుచేశారని చెప్పారు. పూర్తికాకుండానే పూర్తయిపోయింది అని జాతికి అంకితం చేసిన జగన్ జమానా తరువాత కూడా టన్నెల్-2లో ఇంకా 4.2 కి.మీ లైనింగ్ పనులు, బెంచింగ్ పనులు చేయడంతో పాటు, టిబిఎం మెషిన్ తొలగించాల్సి ఉందన్నారు. ఫీడర్ కెనాల్ లైనింగ్ 3 కి.మీ పొడవున రిటైనింగ్ వాల్ నిర్మాణ పనుల కోసం ఇటీవలే రూ.456 కోట్లు తో టెండర్లు పిలిచామని రామానాయుడు వివరించారు. ఈనెలలోనే ఫీడర్ కెనాల్ పనులు మొదలు పెట్టబోతున్నట్లు చెప్పారు. ఆలోగానే నిర్వాసితుల కాలనీలు పూర్తి చేయటం, పరిహారం పంపిణీ తదితర సమస్యలు పరిష్కరిస్తామన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం గత హయాంలో ఈ ప్రాజెక్టుకి సంబంధించి ఏడు కాలనీలలో నాలుగు కాలనీలు నిర్మించినట్లు చెప్పారు. ఆ పనులు తాలూకు బిల్లులు ప్రభుత్వం వచ్చిన తర్వాతే చెల్లించామన్నారు. ఈ కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రణాళిక బద్ధమైన కృషి జరుగుతుందని మంత్రి రామానాయుడు స్పష్టం చేశారు. జగన్ హయాంలో చిల్లిగవ్వ కూడా ఇవ్వని కారణంగా వెలిగొండ నిర్వాసితులకు ఇంకా 900 కోట్ల రూపాయలు ఇవ్వాల్సి ఉందన్నారు. 2026 సంవత్సరం చివరికి ప్రాజెక్టు పూర్తితో పాటు ఇతర సమస్యలను కూడా పరిష్కరిస్తామని రామానాయుడు చెప్పారు.

# వసతి గృహ సంక్షేమాధికారిణి సస్పెండ్

## విధుల పట్ల నిర్లక్ష్యం, అలసత్వంపై మండిపాటు
## ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు

ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లాలోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ కళాశాల బాలికల వసతి గృహం, కనిగిరిలో విద్యను అభ్యసించుచున్న విద్యార్థినులు కళాశాలల సెలవుల, ఇతర పనుల నిమిత్తం ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం తల్లిదండ్రులతోనే ఇంటికి పంపవలసి ఉండగా, వసతి గృహ సంక్షేమాధికారి మాత్రం ఒంటరిగానే విద్యార్థినులను ఇంటికి పంపడం జరుగుతుంది. విద్యార్థినులను ఇంటికి పంపినప్పుడు బోర్డర్స్ మూమెంట్ రిజిస్టర్‌లో నమోదు చేయాలి కానీ అలా రిజిస్టర్‌లో నమోదు సరికాదు. వసతి గృహంలో సరిగ్గా మెనూ కూడా అమలు చేయటం లేదు. విద్యార్ధినుల పట్ల దురుసుగా మాట్లాడటం జరుగుతుంది. పిల్లల ఆరోగ్యం పట్ల, మెనూ పట్ల, విద్య పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవటం లేదు. విద్యార్థినులు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి వారికి ఫోన్ ద్వారా వసతి గృహ సంక్షేమాధికారిపై ఫిర్యాదు చేయడం జరిగింది. గతంలో కూడా సదరు వసతి గృహ సంక్షేమాధికారిపై ఇలాంటి ఆరోపణలు రాగా ఎమ్మెల్యే, జిల్లా డిప్యూటీ డైరెక్టర్, సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహమును సందర్శించి తన వైఖరిని మార్చుకొనవలసినదిగా మందలించడం జరిగింది. కాని తన వైఖరిలో ఎలాంటి మార్పు రాలేదు. కావున విద్యార్థినుల ఫిర్యాదులపై వసతిగృహ సంక్షేమాధికారిపై వచ్చిన ఆరోపణలపై జిల్లా డిప్యూటీ డైరెక్టర్, సాంఘిక సంక్షేమ శాఖ, పి.శివనాయక్, సహాయ సాంఘిక సంక్షేమాధికారి, కనిగిరి వారిని విచారణ చేసి నివేదికలను సమర్పించమని ఆదేశించగా, వారు సమగ్ర విచారణ జరిపి నివేదికలను సమర్పించిన పిదప, జిల్లా డిప్యూటి డైరెక్టర్, సాంఘిక సంక్షేమ శాఖ సదరు విచారణ నివేదికను కలెక్టర్ వారికి సమర్పించగా, కలెక్టర్ కె.చంద్రకుమారిని విధుల నుండి సస్పెండ్ చేసారు. బాలికల వసతి గృహ నిర్వహణకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని సహాయ సాంఘిక సంక్షేమాధికారి, కనిగిరిని కూడా ఆదేశించినట్లు యన్.లక్ష్మా నాయక్ తెలియజేసారు.

# వందేమాతరం గీతం భారతీయులందరికీ గర్వకారణం

**మొదటి పేజీ తరువాయి** బ్యాంక్ చైర్మన్ కామేపల్లి సీతారామ య్య, ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ షేక్ రియాజ్, మేయర్ గంగాడ సుజాత, జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాల కృష్ణ, డిఆర్ఓ బి.చినఓబులేసు, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# ప్రణాళికతో జిల్లాను అభివృద్ధి చేయాలి






















**మొదటి పేజీ తరువాయి** అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్, ఏపి మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ, జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు ప్రస్తావించిన అంశాలపై కూలంకషంగా చర్చించడంతో పాటు ఆ సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రకాశం జిల్లాలో ఆలయాలు అటవీ శాఖ పరిధిలో ఉండటంతో మౌలిక సదుపాయాలు, అభివృద్ధికి కొంత ఇబ్బంది ఉండేదని, సమస్యను సీఎం, డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకువెళ్ళి అటవీ శాఖ ఉన్నతాధికారులతో సమీక్షించడం జరిగిందన్నారు. అటవీ శాఖ పరిధిలో ఆలయాల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలని ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో ప్రజాప్రతినిధులు చర్చించిన అంశాలను పరిగణనలోకి తీసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ పి.రాజాబాబు తెలిపారు. జిల్లాలో శాంతి భద్రతకు చేపడుతున్న చర్యలు వివరిస్తూ, జిల్లాలో గంజాయి అరికట్టడానికి తీసుకుంటున్న చర్యలను ఎస్పీ హర్షవర్ధన్‌రాజు వివరించారు.

### జిల్లా అభివృద్ధికి సమన్వయంతో పని చేయాలి: మంత్రి స్వామి

జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో ప్రజాప్రతినిధులు చర్చించిన అంశాలను, సమస్యలను పరిష్కారించే దిశగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.

### ఆర్వో ప్లాంట్ల నిర్మాణాలు పూర్తి చేయాలి: ఎంపి మాగుంట

జిల్లాలో ప్రజలు తాగునీటికి ఇబ్బంది పడకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని కోరారు. జల జీవన్ మిషన్ కింద జిల్లాకు 2140 కోట్లు నిధులు మంజూరు కావడం జరిగిందని, త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఎంపి నిధులతో చేపట్టిన ఆర్వో ప్లాంట్స్ నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని స్పష్టంచేశారు.

### నూతన భవనాలు మంజూరు చేయాలి: దామచర్ల సత్య

టంగుటూరు పోలీసు స్టేషన్ భవనం శిధిలావస్థలో వుందని, ఇటీవల కురిసిన వర్షాలకు సింగరాయకొండ పోలీసు స్టేషన్ నీట మునగడం జరిగిందని, నూతన భవనాలు మంజూరు చేయాలని తెలిపారు. సింగరాయకొండ, టంగుటూరు, సురారెడ్డిపాలెం వద్ద ఆర్ఓబి నిర్మాణాలకు చర్యలు చేపట్టాల్సిన అవసరం వుందన్నారు.

### పనులు వేగవంతం చేయాలి: డాక్టర్ నూకసాని బాలాజీ

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు జాతీయ రహదారులు దెబ్బతిన్నాయని, దెబ్బతిన్న రహదారులను పునరుద్ధరిస్తూ చర్యలు తీసుకోవాలని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. గ్రామాల్లో ఓఎండి పనులు సక్రమంగా జరగలేదని చాలా పిర్యాదులు వస్తున్నాయని వీటిపై విచారణ జరపాలన్నారు.

### జల్‌జీవన్ మిషన్ నిధుల ఖర్చు ఎంత: లంకా దినకర్

జిల్లాకు జల్ జీవన్ మిషన్ కింద నిధులు, మంజూరు కావడం జరిగిందని, ఆ నిధుల్లో ఎంత నిధులు ఖర్చు చేసారు, ఎన్ని పనులు పూర్తి చేసారని కోరారు.

### గుండ్లకమ్మ పైపులైన్ పనులు వేగవంతం చేయాలి : ఎమ్మెల్యే దామచర్ల

ఒంగోలు నగర ప్రజలకు సురక్షిత తాగు నీటి సరఫరాతో పాటు అమృత్ పథకం 2.0 కింద చేపట్టిన పనులు సత్వరం పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. 2014-19లో గుండ్లకమ్మ నుంచి తాగునీటి కోసం పైప్ లైను పనులు చేపట్టడం జరిగిందని, అందులో 85 శాతం పనులు పూర్తి కావడం జరిగిందని, మిగిలిన 15 శాతం పనులపై దృష్టి సారించాలని కోరారు.

### అరిటి పంట రైతులను ఆదుకోవాలి: ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

2014లో నియోజకవర్గంలో మూడు గ్రామ పంచాయతీల్లో ప్రజల అవసరాల నిమిత్తం తాగునీటిని రవాణా చేయడం జరిగిందని, వాటికి సంబందించిన బిల్లులు వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కంభం చెరువు కింద అరటి పంట దెబ్బతిన్నదని రైతులను ఆదుకోవాలని కోరారు.

### తుపాను బాధిత రైతులను ఆదుకోవాలి: ఎమ్మెల్యే కందుల

ఇటీవల సంభవించిన తుపాను కారణంగా రైతులు నష్టపోవడం జరిగిందని, వారికి న్యాయం జరిగేలా చూడాలన్నారు. అలాగే రోడ్లు దెబ్బతినడం జరిగిందని, ముఖ్యంగా పొలాలకు వెళ్ళే రహదారులు పూర్తిగా దెబ్బతిన్నాయని వాటిని పునరుద్ధరించేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం వుందని ప్రస్తావించారు.

### బ్లాక్ బర్లీ పొగాకు రైతులను ఆదుకోవాలి: ఎమ్మెల్యే బిఎన్

ఇటీవల తుపాను కారణంగా గుండ్లకమ్మ ప్రాజెక్టు నుంచి నీటిని వదలడంతో చాలా గ్రామాల్లో రోడ్లు, పంట పొలాలు నీట మునిగాయని, వ్యవసాయ రోడ్డు బాగా దెబ్బ తిన్నాయని, ఈ రోడ్లను పునరుద్ధరించాలని మంత్రి దృష్టికి తీసుకు వచ్చారు. బ్లాక్ బార్లీ పొగాకు అమ్మకాలు లేక వర్షాల కారణంగా తడవడం జరిగిందని, సంబంధిత రైతులను ఆదుకోవాలని కోరారు.

### మంచి నీటి పథకాలను పూర్తి చేయాలి: ఎమ్మెల్యే ఉగ్ర

నియోజకవర్గ పరిధిలో చేపట్టిన రక్షిత మంచి నీటి పథకాలను త్వరగా పూర్తి చేయాలని కోరారు. అలాగే కనిగిరి నియోజక వర్గ పరిధిలో చేపట్టిన జాతీయ రహదారుల నిర్మాణాలు త్వరగా చేపట్టాలని శాసన సభ్యులు, ఇంచార్జి మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యు అధికారి చినఓబులేసు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ సిబ్బంది కుటుంబ ఆరోగ్య రక్షణకై మెగా వైద్య శిబిరం

సూర్య ప్రతినిధి బాపట్ల, మేజర్‌న్యూస్: పోలీస్ సిబ్బంది వారి కుటుంబ సభ్యుల సంక్షేమమే ధ్యేయంగా మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పీ శ్రీ బి. ఉమామహేశ్వర్ తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో పోలీస్ సిబ్బంది సంక్షేమంలో భాగంగా బాపట్ల జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రమేష్ హాస్పిటల్ బృందం సహకారంతో శుక్రవారం బాపట్ల పట్టణంలోని ఎం.ఎస్.ఆర్. కళ్యాణ మండపంలో పోలీస్ సిబ్బంది వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య సమస్యలను పరీక్షించడానికి ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. కంటికి సంబంధించిన వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం స్వయంగా వైద్య పరీక్షలు జరుగుతున్న విధానాన్ని పరిశీలించి సిబ్బంది యొక్క ఆరోగ్యపరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు సుమారు 200 మంది ఈ మెగా వైద్య శిబిరంలో





వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది వారి ఉమామహేశ్వర్యార్యనిర్వహణలో భాగంగా 24/7 అప్రమత్తంగా విధులు నిర్వహించవలసి ఉంటుందని తెలిపారు. ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా 365 రోజులు పాటు అప్రమత్తంగా విధులు నిర్వహించే క్రమంలో పోలీస్ సిబ్బంది ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తూ ఉంటారని చెప్పారు. దానివల్ల వారి జీవితంలో అనేక ఆరోగ్యపరమైన సమస్యలను ఎదుర్కోవలసి వస్తుందన్నారు. ఈ మెగా వైద్య శిబిరంలో షుగర్, బీపీ, ఇతర రక్త పరీక్షలు, కంటి పరీక్షలతో పాటు ECG, DBD, 2D ECHO తదితర పరీక్షలు పూర్తిగా ఉచితంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. కార్డియాలజీ, గైనిక్, ఆర్థో, ఇతర పలు విభాగాలకు సంబంధించిన స్పెషలిస్టు వైద్యులు మెగా వైద్య శిబిరంలో పాల్గొనడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో బాపట్ల డీఎస్పీ జి. రామాంజనేయులు, సీసీఎస్ డీఎస్పీ పి. జగదీష్ నాయక్, ఏఆర్ డీఎస్పీ పి. విజయసారథి, ఎస్‌బి ఇన్స్పెక్టర్ జి. నారాయణ, అడ్మిన్ ఆర్.ఐ. మౌలుద్దీన్, స్పెషలిస్టు వైద్యులు డాక్టర్ కిరీటి, మధుప్రియ, రోషన్ లు, ఇతర వైద్యులు, వైద్య సిబ్బంది, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## వందేమాతరం గీతానికి 150 ఏళ్లు

బాపట్ల మేజర్ న్యూస్ వందేమాతరం గీతం ఆలపించి 150 సంవత్సరాలు కావడంతో చీరాల పట్టణంలోని శ్రీభావపురి రియల్ ఎస్టేట్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం అసోసియేషన్ సభ్యులందరూ కలిసి వందేమాతరం గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు బొట్టు కృష్ణ మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమ కాలంలో ఉద్యమకారులందరిలో కూడా ఈ వందేమాతరం గీతం దేశభక్తిని నింపిందని, అందర్నీ ఏకతాటి మీద నడిపించిందని ఇది ఎంతో గర్వకారణం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ బావ పూరి రియల్ ఎస్టేట్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బొట్టు కృష్ణ సెక్రెటరీ మోర్ రమేష్ జాయింట్ సెక్రెటరీ ఎస్కే సుభాని కోశాధికారి రత్తయ్య సభ్యులు పాల్గొన్నారు.

## 150 వసంతాల వందేమాతరం జాతీయగీతం: తాండ్ర

బాపట్ల, మేజర్‌న్యూస్: పట్టణం లోని విజయలక్ష్మి పురం లోని బాపట్ల మాజీ సైనిక సంక్షేమ సంఘ కార్యాలయంలో అసోసియేషన్ అధ్యక్షులు పుట్ట ఆశ్శేషరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ గేయం వందేమాతరం 150 వసంతాల వేడుకలలో రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాలపన చేశారు. సందర్భంగా తాండ్ర సాంబశివరావు మాట్లాడుతూ ప్రముఖ స్వాతంత్ర సమర యోధుడు బంకించంద్ర చటర్జీ ద్వారా సంస్కృత భాషలో సాధారణ గీతంగా రచింపబడిన వందేమాతరం గేయం 07 నవంబర్ 1875 వ సంవత్సరంలో ప్రచురింపబడి స్వాతంత్ర సమరంలో రణ నినాదంగా మారి ప్రతి భారతీయుడు ఆలపించడం ద్వారా భారతదేశం



నుండి బ్రిటిష్ వారిని పారదోలడంలో ప్రముఖ పాత్ర వందేమాతరానికి దక్కుతుందని అనడంలో ఎలాంటి సందేహం లేదని ఆయన తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు పుట్ట ఆదిశేషారెడ్డి ఉపాధ్యక్షులు చలికొండ వెంకటా క్షిణారావ్ షేక్ మొహిద్దిన్ రాష్ట్ర కమిటీ గౌరవ సలహాదారులు సుంకర శేషగిరిరావు సీనియర్ మాజీ సైనికులు వెంకటేశ్వర్లు, ధర్మారెడ్డి బాపట్ల అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



## ఇసుకాసురులపై చర్యలు తీసుకోండి

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం యాజలి గ్రామంలో అనుమతులు లేకుండా రాత్రిపూట అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని బోరుగడ్డ జీవన్ అన్నారు. కర్లపాలెం రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ షాకిర్ పాషాకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జీవన్ మాట్లాడుతూ అసైన్డ్ భూమిలో 25 అడుగుల లోతు త్రవ్వి వదిలేస్తున్నారు. అనుమతులు లేకుండా అక్రమంగా మైనింగ్ చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నం కిషోర్, ఎం.జాన్సీ ,ఉమా, జయమ్మ,కుమారి,సంపూర్ణమ్మ తదితరులు పాల్గొన్నారు

## గుర్తుతెలియని మృతదేహం లభ్యం

రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లె పట్టణము లోని 26 వార్డ్ మోంట్ ఫోర్ట్ స్కూల్ రోడ్ సూర్య బెకరి వెనుక గల ఖాళీ ప్లాట్స్ లో ఉరి వేసుకుని షుమారు 30 నుండి 35 సంవత్సరముల వయస్సు గల ఒక మగ వ్యక్తి చనిపోయి ఉన్నాడు. ఇతను తెలుపు నలుపు గదులు గల చొక్కా ధరించి ఉన్నాడు. 26 వ వార్డ్ వి ఆర్ ఓ పద్మావతి ఇచ్చిన రిపోర్ట్ మేరకు పట్టణ సీఐ మల్లిఖార్జునరావు నేరస్తలమును పరిశీలించినారు. ఎస్ ఐ రాజశేఖర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సాయిల్ హెల్త్ ప్రోగ్రాంపై అవగాహన





రేపల్లె, మేజర్‌న్యూస్: స్కూల్ విద్యార్థులకు భూసార పరీక్షలు ఫలితాల విశ్లేషణ వాటి గురించి ఆత్మ వారి సౌజన్యంతో సంచార భూసార పరీక్షా కేంద్రం వ్యవసాయ అధికారి ఉయ్యూరి లోకేశ్వరి స్కూల్ విద్యార్థులకు వివరించారు. శుక్రవారం పట్టణంలోని అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల వడ్డీ వారి పాలెం గ్రామంలో ఉన్న హైస్కూల్లో ఆత్మ వారి సౌజన్యంతో సంచార భూసార పరీక్షా అవగాహన కల్పించారు ఈ సందర్భంగా లోకేశ్వరి మాట్లాడుతూ రైతులకు భూసార పరీక్షలు అవలంబించే పద్ధతులు మట్టి నమూనాల సేకరణ విధివిధానాలు మట్టి నమూనాలు సేకరించిన తర్వాత ల్యాబ్ లో పరీక్షించుట విధానాలు వాటి యొక్క ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు విపులంగా వివరించారు అలాగే మట్టి నమూనాలు తీయు విధానం గురించి ప్రాక్టికల్ గా చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మహేష్ బాబు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల (బాలికల) ప్రిన్సిపాల్ గిరి కుమారి, ఏఈఓ సుమంత్ ఎంపీఈవో ప్రసాద్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నదిలో దూకి వివాహిత ఆత్మహత్య



రేపల్లె, మేజర్‌న్యూస్: పట్టణములోని 5 వ వార్డ్ కు చెందిన గరికపాటి రమాదేవి 27 సంవత్సరములు అను ఆమె ఇంటి పనుల విషయములో తల్లి తో ఒకరిపై ఒకరు గొడవ పడి తనకు తోడూ ఎవరు లేరని మనస్తాపము చెందిన కృష్ణా నదిలో దూకి ఆత్మ చేసుకుందని పట్టణ సి ఐ మల్లిఖార్జున రావు తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ షుమారు 10 సంవత్సరముల క్రితము లక్ష్మణ రావు అను అతనితో వివాహము అయి కొద్ది నెలలకే విడిపోయి తన తల్లి అయిన మహాలక్ష్మి వద్ద నే ఉంటూ ఇళ్ళల్లో పనులు చేస్తూ జీవిస్తూ ఉన్నట్లు రాత్రి సమయములో మృతురాలు ఆమె తల్లి ఇంటి పనుల విషయములో ఒకరిపై ఒకరు గొడవ పడి తనకు తోడూ ఎవరు లేరని మన స్తాపము చెంది మద్యాహ్నము 12.30 గంటల సమయములో పెనుమూడి గ్రామము లో వారధిపై నుండి కృష్ణా నది లో దూకి ఆత్మ హత్య చేసుకున్నట్లు గా మృతురాలి తల్లి ఇచ్చిన రిపోర్ట్ మేరకు సి ఐ మల్లిఖార్జునరావు నేరస్తల మును కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నానట్లు తెలిపారు.

## పానీపూరి తయారీపై ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ తనిఖీ



బాపట్ల, మేజర్‌న్యూస్: పట్టణంలోని అపరిశుభ్ర వాతావరణంలో పానీపూరి తయారు చేస్తున్నట్లు ఫుడ్ సేఫ్టీ అధికారి దేవరాజు నోటిఫికేషన్ కి రాగానే శుక్రవారం రంజిత్ భాయ్ పానీ పూరి తయారీ స్థావరంపై ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. అక్కడ అపరిశుభ్ర వాతావరణంలో పానీపూరి తయారూ చేస్తున్నట్లు గమనించిన దేవరాజు వారికి నోటీసులు జారీ చేశారు. తయారు చేసే పదార్థాలలో హానికరమైన సింథటిక్ కలర్స్ ను కల్తీని గుర్తించిన ఫుడ్ సేఫ్టీ అధికారి కొన్ని పదార్థాల శాంపిల్స్ను టెస్టింగ్ కొరకు తీసుకోవడం జరిగింది. సందర్భంగా దేవరాజు మాట్లాడుతూ తయారీదారులు ఫుడ్ సేఫ్టీ పాటించకపోతే కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని దేవరాజు తెలిపారు.

## ఇంటి పన్నులు వసూలు చేయాలి



కర్లపాలెం, మేజర్‌న్యూస్: నవంబర్ నెల ఆఖరి లోపు ఇంటి పన్నుల వసూలును పూర్తి చేయాలని డి ఎల్ డి ఓ .సి హెచ్ విజయలక్ష్మి అన్నారు. కర్లపాలెం మండల పరిషత్ కార్యాలయంలో ఇంజనీరింగ్, డిజిటల్ అసిస్టెంట్ లు,కార్యదర్శులకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ ఇంటి పన్నులను ఆన్లైన్ ద్వారా చెల్లింపులు జరిగే విధంగా కార్యదర్శులు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాలలోని సర్వేలను పూర్తి చేయాలన్నారు. సమిత్వ కార్యక్రమంను సకాలంలో పూర్తి చేయాలన్నారు. సర్వేలు సకాలంలో పూర్తి చేయని వారిపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ అద్దురి శ్రీనివాసరావు, డిప్యూటీ ఎంపీడీఓ ఐనంపూడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## ఐక్యతకు మారుపేరు వందే మాతరం

కర్లపాలెం, మేజర్‌న్యూస్: భారతదేశం గర్వించదగింది వందేమాతరం అని ఎంపీడీవో శ్రీనివాసరావు అన్నారు. వందేమాతరం వచ్చి 150 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా దానిని రచించిన మహనీయుడు బకించంద్ర చటర్జీ చిత్రపటానికి పూలమాలయేసి కొనియాడారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాసరావు మాట్లాడుతూ భారతదేశం యొక్క ఔనత్యాన్ని సాటేది మన వందేమాతర గేయం అన్నారు. ఈ కార్యక్రమంలో పిఓపిఆర్డి అయినంపూడి శ్రీనివాసరావు, ఏవో రజిని, సీనియర్ అసిస్టెంట్, ఆఫీస్ ఇబ్బంది పాల్గొన్నారు.

## యానిమేటర్‌గా కొండమూది సూరత్న జయంతిని కొనసాగించండి: హైకోర్టు



బాపట్ల, మేజర్‌న్యూస్: యానిమేటర్ గా గత 25 ఏళ్ళుగా పనిచేస్తున్న తనను కాదని నిబంధనలకు వ్యతిరేకంగా తొలగించారని హై కోర్టు ను నర్రావారిపాలెం పంచాయతీ యానిమేటర్ కొండమూది సూరత్న జయంతి ఆశ్రయించారు. దీనిపై వాదనలు విన్న హైకోర్టు సూరత్న జయంతి నే యానిమేటర్ గా కొనసాగించండి అని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ సందర్భంగా సూరత్న జయంతి మాట్లాడుతూ న్యాయం గెలిచింది అని, ఉన్నత న్యాయస్థానం తనకు న్యాయం చేసింది అని ఆమె సంతోషం ఎల్లపుచ్చారు.

## మూడు కుటుంబాలకు సరుకులు పంపిణీ



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం యాక్షన్ టవర్స్ మాజీ సైనికులు అబ్దుల్ రాజా కుమారుడు హైదరాబాద్ వలి వారి మిత్ర బృందం ఇందిరా నగర్ లోని ముగ్గురు నిరుపేద కుటుంబాల వారికి నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హైదరాబాద్ వలి మాట్లాడుతూ పేదలకు బియ్యం ,నిత్యావసర సరుకులు ,దుప్పట్లు ,అనారోగ్యంగా ఉన్న వారికి ఆర్థిక చేయూత అందించడం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో పఠాన్ కరిముల్లా ఖాన్, బాజి తదితరులు పాల్గొన్నారు.



## వందేమాతరం గేయాన్ని ఆలపించిన అధికారులు

నిజాంపట్నం, మేజర్ న్యూస్: ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలలో విద్యార్థులు పాఠశాల లోపలికి వెళ్లే ముందుగా వందేమాతరం జాతీయ గేయం పాడుకుని తరువాత క్లాసు లోపలికి వెళ్లే వారమని ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి తెలియజేశారు. అలాంటి వందేమాతరం గేయం రచించి నేటికీ 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భముగా శుక్రవారం నిజాంపట్నం మండల పరిషత్త్ కార్యాలయంలో ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి ఆధ్వర్యంలో అధికారులతో కలిసి వందేమాతరం గేయాన్ని పాడుకొని గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ లక్ష్మీకాంతమ్మ, జూనియర్ అసిస్టెంట్ రామకృష్ణ , నిజాంపట్నం మరియు పల్లపట్ల పంచాయి తీ కార్యదర్శులు మోడీ శ్రీనివాసరావు, శివ లీల, యాదవ్ పాలెం ఎంపీపీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు సుబ్బారావు మరియు విద్యార్థులు, ఎంఈఓ కార్యాలయ సిబ్బంది, ఎన్నారై జి ఎస్ సిబ్బంది, డ్వాక్రా యానిమేటర్స్ పాల్గొన్నారు.



## క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలి

కర్లపాలెం, మేజర్ న్యూస్ .క్యాన్సర్ వ్యాధిపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని డాక్టర్ సిద్దార్ధ అన్నారు.కర్లపాలెం మండలం పేరలి ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల ఆధ్వర్యంలో హైస్కూల్ లో జాతీయ క్యాన్సర్ దినోత్సవ అవగాహన కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా క్యాన్సర్ రావటానికి గల కారణాలు, రాకుండా ఎలాంటి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి, ఆధునిక చికిత్స పద్ధతులు మొదలైనవి వివరించారు, ఈ కార్యక్రమంలో ఆయుష్ వైద్యదికారి డా సిద్ధార్ధ, పేరలి ఎం ఎల్ పి హెచ్ ప్రియాంక, ఆషాలు ఆయుర్వేద వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.



## నూతన వస్త్ర బహుకరణ వేడుకలో వరికూటి

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామానికి చెందిన వైఎస్ఆర్సీపీ బాపట్ల జిల్లా వాణిజ్య విభాగ ప్రధాన కార్యదర్శి కొల్లూరు వెంకట నాగార్జున–అనూష ల కుమార్తె హేమ,కుమారుడు సాయి మణికంఠ ల నూతన వస్త్ర బహుకరణ కార్యక్రమం భట్టిప్రోలు గ్రామంలోని శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవస్థానం నందు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ నూతన వస్త్ర బహుకరణ వేడుకకు ముఖ్య అధితులుగా వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వేమూరు నియోజకవర్గ సమన్వయకర్త వరికూటి అశోక్ బాబు విచ్చేసి చిరంజీవులను ఆశీర్వదించారు.అశోక్ బాబు తో భట్టిప్రోలు టౌన్ ప్రెసిడెంట్ కుందేటి రమేష్,మండల కన్వీనర్ పడమటి శ్రీనివాసరావు,వైసీపీ బాపట్ల జిల్లా అధికార ప్రతినిధి సయ్యద్ సిరాజుద్దీన్,జల్లి జోషీకాంత్,బొల్లెద్దు ప్రతాప్,తదితర నాయకులు చిరంజీవులను ఆశీర్వదించారు.

## వరద బాధితులకు నిత్యావసరాల పంపిణీ



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని చల్లారెడ్డిపాలెం చేనేతపూరి కాలనీలోని వరద ముంపు బాధితులకు టీడీపీ నాయకులు నిత్యావసర సరుకులను శుక్రవారం పంపిణీ చేశారు. బాధితులకు 50 కేజీల బియ్యం, కందిపప్పు, చక్కెర, బంగాళదుంపలు, నూనె తదితర నిత్యావసర వస్తువులను అందజేశారు.ఈ సందర్భంగా టీడీపీ నాయకుడు కీర్తి పూర్ణచంద్రరావు మాట్లాడుతూ, వరద ముంపు బాధితుల పట్ల కూటమి ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. బాధితుల అవసరాలను తీర్చేందుకు ప్రతి విధంగా సహాయం అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎంపిడిఓ కార్యాలయంలో రగడ







- **అధికార పార్టీ టిడిపిదే అయిన వైసీపీ ఎంపీపీదే ఆధిపత్యం**

తర్లుపాడు, మేజర్‌న్యూస్: తర్లుపాడు మండల ప్రజా పరిషత్ (ఎంపీపీ) కార్యాలయం పరిధిలో జరుగుతున్న పరిణామాలు ఇప్పుడుమండలంలో చర్చనీయాంశంగా మారాయి. సుదీర్ఘ చరిత్ర కలిగిన ఈ భవనం, ప్రస్తుత అధికార పార్టీ (తెలుగుదేశం) ప్రభుత్వం ఉన్నప్పటికీ, ఇక్కడ వైఎస్సార్సీపీ పార్టీకి చెందిన ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి ఆధిపత్యం చెలాయిస్తున్నారని, సిబ్బందిపై ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కార్యాలయ భవనం చరిత్ర – బహుళ వినియోగంతర్లుపాడు మండల ప్రజాపరిషత్ కార్యాలయం భవన నిర్మాణం 2002లో కంభం నియోజకవర్గం అప్పటి టిడిపి ప్రభుత్వం హయాంలో ప్రారంభమైంది ఆనాటి ఎమ్మెల్యే కందుల నాగార్జున రెడ్డి, ఆనాటి మంత్రి దామచర్ల ఆంజనేయులుప్రారంభించారు. 2005లో ఉపాధి హామీ పథకం ప్రవేశపెట్టినప్పటి నుండి నేటి వరకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కార్యాలయం ఇందులోనే కొనసాగుతోంది. తొలగించిన ఇతర కార్యాలయాలు మహాత్మా గాంధీ ఉపాధి కార్యాలయం గేటును పాఠశాల వద్ద నిర్మించడంతో, తహసీల్దార్ కార్యాలయం 2022 వరకు ఉపాధి కార్యాలయం లోనే కొనసాగింది. తహసీల్దార్,కార్యాలయం తొలగిన తర్వాత, విద్యాశాఖ కార్యాలయం పిల్లలకు పుస్తకాల నిల్వకోసంఈస్థలాన్నిఉపయోగిస్తోంది. వైసీపీ ఎంపీపీ వర్సెస్ అధికార యంత్రాంగం గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు లేని ఇబ్బందులు, ప్రస్తుతంతెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వైసీపీ ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మికారణంగాఏర్పడుతున్నాయని కార్యాలయ సిబ్బంది వాపోతున్నారు. అధికార పార్టీలో మార్పు వచ్చినప్పటికీ, ఎంపీపీదే ఇక్కడ హవా కొనసాగుతోందని తెలుస్తోంది.

### ప్రధాన ఆరోపణలు – పత్రాల తొలగింపు

ఎంపీపీ ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ, మహాత్మాగాంధీ ఉపాది ,కార్యాలయం ఫీల్డ్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్ ల మీటింగ్ హాల్లోనిబీరువాలోఉన్నముఖ్యమైన పత్రాలను, ఫైళ్ళను బయట పడేయించారు. మస్టర్లు, ఎం–బుక్‌లు, హార్టీకల్చర్ తదితర ఆడిట్ సంబంధిత ఫైల్స్ ను బీరువాలను బయట పడేపిచ్చింది సిబ్బందిపై ఆధిపత్యం: ఎంపీపీ హెూదాలో ఉన్నందున, ఎఫ్.ఏ.లు, టి.ఏ.లు ఆమెకు వ్యతిరేకంగా నోరుమెదపలేని పరిస్థితి. ఏకంగా ఏపీఓస్థాయిలో ఉన్న అధికారులు కూడా నిస్సహాయత వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది.

### కార్యాలయం వినియోగంపై ఆంక్షలు

గత రెండు నెలల నుండి ఎంపీడీఓ కార్యాలయంలోని కుర్చీలు, ఫ్యాన్లు వంటి వస్తువులను ఏ సిబ్బందీ వాడకూడదని ఎంపీపీ ఆంక్షలు విధించారనిఆరోపణలుఉన్నాయి."నేనే బాస్" ధోరణి: "ఎంపీడీఓ కార్యాలయానికి బాస్ నేనే, నేను చెప్పిందే వేదం, చేయాల్సిందే" అంటూ ఎంపీపీ సిబ్బందిపై అదుపులేకుండా మాట్లాడుతున్నట్లు, నోరు జారుతున్నట్లు సిబ్బంది తరపు నుండి తీవ్ర ఆరోపణలు వస్తున్నాయి. ఈ పరిణామాలు మండల ప్రజాపరిషత్ కార్యాలయం పనితీరుపై తీవ్రప్రభావం చూపుతున్నాయి. కార్యాలయ సిబ్బంది, మహాత్మా గాంధీ ఉపాధి సిబ్బంది నిత్యంఒత్తిడితోవిధులునిర్వర్తించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### తదుపరి చర్యలు?

ఆడిట్ సంబంధిత కీలక పత్రాలను బయట పడేయడం, ప్రభుత్వ కార్యాలయ వస్తువుల వినియోగంపై ఆంక్షలు విధించడం వంటి చర్యలపై ఉన్నతాధికారులు ఎలాస్పందిస్తారో, అధికార పార్టీ ఈ సమస్యను ఎలా పరిష్కరిస్తుందో వేచి చూడాలి

# మొంథా బాధితులకు ప్రభుత్వ సాయం



వేతపాలెం, మేజర్‌న్యూస్ :మొంథా తుఫాన్ ప్రభావంతో తీవ్రంగా నష్టపోయిన ముంపు ప్రాంత ప్రజలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సహాయక చర్యలు ప్రారంభించింది. రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు చేనేత కళాకారులతో పాటు తుఫాన్ ప్రభావిత కుటుంబాలకు 50 కిలోల బియ్యం, వంట నూనె, పంచదార, కందిపప్పు, ఆలు గడ్డలు వంటి నిత్యావసర సరుకులు ప్రత్యేకంగా అందజేస్తున్నారు.చీరాల నియోజకవర్గ శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య సూచనలతో వేటపాలెం మండలం పందిళ్లపల్లి గ్రామంలో కూటమి ప్రభుత్వం తరఫున సహాయక సరుకుల పంపిణీ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ యువనేత పసుపులేటి సాయి, పందిళ్లపల్లి గ్రామ మాజీ ఉపసర్పంచ్, చీరాల నియోజకవర్గం టీడీపీ రైతు అధ్యక్షులు పోలకం శేఖర్, టీడీపీ పందిళ్లపల్లి గ్రామ అధ్యక్షులు బాలచంద్ర, టీడీపీ నాయకులు బసవేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు సహాయక చర్యలపై సంతోషం వ్యక్తం చేశారు.

# యోగా పోటీలకు ప్రాడిజీ విద్యార్థి ఎంపిక




బాపట్ల, మేజర్‌న్యూస్: క్రమశిక్షణతో ఉంటూ ఉత్తమ శిక్షణ తీసుకొని ఉమ్మడి జిల్లాస్థాయి యోగా పోటీలలో విశిష్ఠ ప్రతిభ కనబరిచి నక్కల కౌషిక్ బంగారు పతకం సాధించి ప్రాడిజీ విద్యాలయ కు మంచి పేరు ప్రతిష్టలు తీసుకు వచ్చాడని ప్రిన్సిపల్ బ్రజేష్ కానూన్గో అన్నారు. రావెల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ నెల నాల్గవ తేదీన జరిగిన స్కూల్ గేమ్ ఫెడరేషన్ అండర్ 14 విభాగమ్ యోగా పోటీలలో నక్కల కౌషిక్ పాల్గొని ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకం సాధించారన్నారని రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు ఎంపిక అయ్యారని పేర్కొన్నారు.నక్కల కౌషిక్ కు బంగారు పతకాన్ని మెమొంటో ను యోగా గురూజీ స్వాత్మ రామస్వామి,మల్లిఖార్జున్ గురూజీ వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాస రెడ్డిలు అందచేసి అభినందించారు కౌషిక్ ను ప్రాడిజి విద్యాలయ ప్రాంగణం లో శుక్రవారం అభినందన సభ ఏర్పాటు చేసి ప్రిన్సిపల్ బ్రజేష్ కానూంగో డైరెక్టర్లు మాచబత్తిని శ్రీనివాస రావు ,చింతకాయల పార్ధసారథి,పెదమల్లు ఉదయ చంద్ర రావు,ఉపాధ్యాయులు అభినందించారు



## మత్స్యకార సొసైటీ సభ్యులకు నిత్యవసరాలు పంపిణీ

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలం పల్లెకోన గ్రాములో శుక్రవారం మోథా తుఫాను వల్ల జీవన భ్రుతి నష్టపోయిన శ్రీ వెంకటేశ్వర మత్య కారసొసైటీకి కూటమి ప్రభుత్వం మత్యకారులకు నిత్యవసరసరుకులు పంపిణి చే యడంజరిగింది.ఈకార్యక్రములో రాష్ట బీసి సెల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ రాయన ప్రసాద్,గ్రామ పార్టీ అద్యక్షులు రావూరి వరప్రసాద్,ఎంపీటీసి దున్న తిరుపతి బాబు,వేజళ్ళ సతీష్, మండవ రామకోటేశ్వరరావు,వేజళ్ళ సోమశేఖరరావు పర్చురి శ్రీనివాసరావు,చిలుమూరి రఘు, పురమా నాగరాజు,సొసైటి ప్రసిడెంట్ చింతా సుబ్బయ్య, వైస్ ప్రసిడెంట్ కో లాట్టి క్రిష్ణ.సినీయరు నాయకులు మచ్చా శ్రీనివాసరావు,సేరు సందయ్య.పార్టీనాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## సామూహిక వందేమాతరం గానం

తాళ్లూరు, మేజర్‌న్యూస్: వందేమాతరం 150 వార్షికోత్సవం సందర్భంగా సామూహిక వందేమాతరం గానం తాళ్లూరు ఎంపీడివో కార్యాలయంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ యం. వెంకట రెడ్డి, ఎంపీడీవో పి.అజిత, ఎంఈఓ జి.సుబ్బయ్య, ఏఈ హనుమంతరావు, తాళ్లూరు పంచాయతి కార్యదర్శి షేహ నాజ్ బేగం, మండల కన్వీనర్ యం.వెంకటేశ్వర రెడ్డి, మండల నాయకులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# కార్యకర్తల దిశగా అడుగులు వేయాలి

- పామూరులో టీడీపీకి ఉత్సాహం ఉంది... కానీ అనుబంధం బలపడాలి!
- అధికారంలో ఉన్నా కార్యకర్తల వద్దకు చేరాల్సిన అవసరం స్పష్టమవుతోంది
- గతంలో పార్టీని నిలబెట్టిన వారిని గుర్తించి ముందుకు తీసుకెళ్తే శక్తి రెట్టింపు
- ప్రజల్లో తిరిగే నేతలే ఇప్పుడు కార్యకర్తల నమ్మకానికి ప్రతీక
- పార్టీ కోసం మేము సిద్ధం... నాయకులు మా పక్కన ఉండాలి అంటున్న పామూరు కార్యకర్తలు



పామూరు, మేజర్‌న్యూస్: పామూరు మండల రాజకీయాల్లో ఇప్పుడు ఒక్క మాట చర్చనీయాంశంగా మారింది. కార్యకర్తలతో అనుబంధం బలపడాలి! అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం పార్టీ ఇప్పుడు ప్రజల్లో తిరిగి నూతన ఉత్సాహాన్ని నింపుతుంది. కానీ క్షేత్రస్థాయిలో కార్యకర్తలు మాత్రం మాకు దగ్గరగా ఉండే నాయకులు కావాలి అని భావిస్తున్న స్వరాలు వినిపిస్తున్నాయి. గత వైసీపీ పాలనలో కూడా ప్రజలతో మమకారం పెంచుకున్న నాయకుడు నేడు కూడా అదే ఉత్సాహంతో ప్రజల్లో తిరుగుతున్నారు. అధికారం మారినా వారి తీరు మాత్రం మారలేదు. సమస్యలు విన్నవించుకునే ప్రతి ఒక్కరి వద్దకు చేరుకుని పరిష్కార మార్గాలు చూపిస్తూ ప్రజల్లో మమకారం పెంచుతున్నారు. ఇదే సమయంలో టీడీపీ అధికారంలోకి రావడంతో కార్యకర్తలలో కొత్త ఆశలు రేకెత్తాయి. కానీ వారిని దగ్గరగా కలవడం వారితో కూర్చోవడం వంటి పాత బంధం మళ్లీ పునరుద్ధరించాల్సిన అవసరం ఉందని టిడిపి కార్యకర్తలు చెబుతున్నాయి. పార్టీ అధికారంలోకి రావడం మా గర్వం. ఇప్పుడు నాయకులు మాతో ఉండి మాకు దారిచూపాలి. మేము ఎప్పుడూ సిద్ధమే అని పామూరు కార్యకర్తలు స్పష్టంగా చెబుతున్నారు. స్థానికంగా పార్టీ బలపడాలంటే గతంలో రాత్రింబవళ్ళ కష్టపడ్డ కార్యకర్తలను గుర్తించి వారికి తగిన గుర్తింపు ఇవ్వడం అత్యంత కీలకం అని రాజకీయ విశ్లేషకులు సూచిస్తున్నారు. పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మమకారం రెట్టింపవ్వాలి. ప్రజల్లోకి వెళ్లి కార్యకర్తలతో కలవడం పార్టీ భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తుంది అని వారు అభిప్రాయపడుతున్నారు. మండల స్థాయిలో చిన్నచిన్న గ్రూపుల మధ్య అనుసంధానం పెంచి అందరినీ కలుపుకుని నడిపే చైతన్యం అవసరమని స్థానికంగా వినిపిస్తోంది. పార్టీ కోసం మేము ఎప్పుడూ సిద్ధం నాయకులు మా పక్కన ఉంటే మేము రెట్టింపు ఉత్సాహంతో పనిచేస్తాం అని మండల కార్యకర్తలు చెబుతున్నారు. ప్రజల్లోకి వెళ్లి కార్యకర్తల భుజాన చెయ్యివేసి పాత మమకారాన్ని గుర్తు చేస్తే పామూరులో టీడీపీ శక్తి మళ్లీ ఉరకలు వేస్తుందని విశ్లేషకుల అంచనా.




## క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలి

కనిగిరి, మేజర్‌న్యూస్: క్యాన్సర్ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని కనిగిరి డివిఎస్పీ పి సాయి ఈశ్వర్ యస్వంత్ అన్నారు. జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం సందర్భంగా అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డివిఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్ మాట్లాడుతూ ప్రాథమిక దశలో క్యాన్సర్‌ను గుర్తించినట్లయితే వ్యాధి నయం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తుళ్లూరు శ్రీరామ్, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షేక్ ఫిరోజ్, టౌన్ తెలుగు యువత అధ్యక్షులు అచ్చాల రవి, నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు దొడ్డా సురేష్, టౌన్ నాయకులు, షేక్ ఖాజా మొహిద్దున్, నిలిశెట్టి అంజి నాయుడు, షేక్ నజీముద్దీన్, నాగ పాతూరు, షేక్ ఈలియాజ్, బొందలపాటి మురళి, నామా పార్వతి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.




## ఏఓఐ జోనల్ మహాసభలను జయప్రదం చేయాలి

కనిగిరి, మేజర్‌న్యూస్: ఈనెల 8,9 తేదీలలో తెలంగాణ రాష్ట్రం ఖమ్మంలో జరగనున్న ఎల్ఐసి ఏజెంట్ల యూనియన్ ఏఓఐ (సిఐటియు అనుబంధం) 6వ మహాసభలను జయప్రదం చేయాలంటూ కనిగిరి ఎల్ఐసి శాటిలైట్ కార్యాలయం నందు శుక్రవారం కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఏఓఐ యూనియన్ కనిగిరి ఎస్ఓ, కోశాధికారి పువ్వాడ తిరుపతయ్య మాట్లాడుతూ ఎల్ఐసిని కాపాడాలని ఏజెంట్లను రక్షించాలనే నినాదంతో ఏఓఐ ఏర్పడిందన్నారు. ఎల్ఐసిలో జీఎస్టీ రద్దు కోసం, అనేక సమస్యల పరిష్కారం కోసం ఏఓఐ తీవ్రంగా కృషి చేసి విజయం సాధించింది అన్నారు. భీమా సుగం నిలుపుదల చేయటంలో కృషి చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓఐ నాయకులు కె.అనూక్, కె.సునీల్, రాయళ్ళ సుబ్బారాయుడు, ఎస్.ప్రభాకర్, వేల్పుల తిరుపతయ్య, పి.మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## వందేమాతరానికి 150 సంవత్సరాలు

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు, కలెక్టర్ ఆదేశాల మేరకు వందేమాతరం గీతము రచించి 150 సంవత్సరములు అయిన సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి రంగ సుబ్బారాయుడు అధ్యక్షతన వందేమాతరం గీతాన్నిసిబ్బంది సిబ్బంది ఆలపించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ వందేమాతర గీతం బంకించంద్ర చటర్జీ రచించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## 150వ వందేమాతరం వేడుకలు

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండలంలోని తూమాడు గ్రామంలో ఎంపీపీ హెచ్ పి స్కూల్ నందు దేశ స్వాతంత్ర్య సాధనకు ప్రతి ఒక్కరిని ప్రేరేపించి, అందరిని ఒకటిగా చేసిన 1876వ సంవత్సరములో కీ.శే.బంకిమ్ చంద్ర చటర్జీ రచించిన పాట 'వందేమాతరం' 2026 నవంబర్ నాటికి 150 సంవత్సరాలు పూర్తి చేసుకొనుచున్న సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు 150వ వందేమాతరం వేడుకలు జరుపుకుంటున్నట్లు ఇంజనీరింగ్ అసిస్టెంట్ షేక్ షరీఫ్ తెలిపారు. శుక్రవారం 'వందేమాతరం' పాటను సామూహికంగా ఆలపించటం జరిగినది. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్, శరణ్య, జ్యోతి కుమారి, గిరిజ, వెంకట్రావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## దృష్టి మళ్లించి 3.90 లక్షలు దోచుకెళ్లారు



ఇంకొల్లు, మేజర్‌న్యూస్: ఒక వ్యక్తి దృష్టి మళ్లించి 3.90 లక్షల రూపాయలను అపహరించిన ఘటన శుక్రవారం ఇంకొల్లు ప్రాంతంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం, స్థానిక కాంతయ్య అనే వ్యక్తి బంగారు నగలను తనఖా పెట్టి బ్యాంకులో రుణం తీసుకున్నాడు. ఆ నగలను విడిపించుకోవడానికి 3.90 లక్షల రూపాయల నగదుతో బ్యాంకుకు వెళ్లాడు. నగలు విడిపించుకోవడానికి మరికొంత సొమ్ము అవసరమని భావించి, తీసుకువచ్చిన మొత్తం చాలకపోవడంతో మిగతా డబ్బు కోసం సైకిల్‌పై ఇంటికి బయలుదేరాడు. ఈ క్రమంలో మార్గమధ్యంలో బైక్‌పై వచ్చిన ఇద్దరు వ్యక్తులు కాంతయ్య దృష్టి మళ్లించి, అతని వద్ద ఉన్న డబ్బును తీసుకుని వేగంగా పరారయ్యారు. బాధితుడు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వగా, ఇంకొల్లు ఎస్సై సురేష్ సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఎస్సై మాట్లాడుతూ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని, పరారైన నిందితులను గుర్తించడానికి పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరా దృశ్యాలను పరిశీలిస్తున్నామని తెలిపారు.

## జాతీయ ఉద్యమ చైతన్యానికి 'వందేమాతరం' జీవనాడు



కొత్తపట్నం, మేజర్‌న్యూస్: వందేమాతరం 150 సంవత్సరాలు ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. శుక్రవారం కొత్తపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందేమాతర గీతం విరచితమై 150 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా 2025 నవంబర్ 7 నుంచి సంవత్సరం పాటు ఉత్సవాలు జరుపుకోవాలని భారత ప్రభుత్వం పిలుపునిచ్చింది ఇదే సంకల్పాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అక్టోబర్ నెల మాన్ కీ బాత్‌లో పేర్కొన్నారు. రాష్ట్రీయ స్వయం సేవతో పాటు ఇతర సంస్థలు వందేమాతరం 150 సంవత్సరాల ఉత్సవం ను ఘనంగా జరుపుకుం టున్నాయి. ఈ సమావేశానికి ఎస్ఎంసి చైర్మన్ వంశీ కృష్ణారెడ్డి అధ్యక్షత వహించారు. 1875 నవంబర్ 7వ జాతీయ కలగనల ప్రకారం కార్తీకమాసము శుక్లపక్ష నవమి నాడు వందేమాతరం విరిచితమైంది. ఆరోజు అక్షయ నవమి కావడం వలన జగత్ దాత్రి పూజ కూడా ప్రజలు జరుపుకుంటున్నారు. 1896లో కలకత్తాలో జరిగిన అఖిల భారత కాంగ్రెస్ సమావేశంలో గురుదేవ్ రవీంద్రనాథ్ ఠాగూర్ మొదటిసారి వందేమాతర గీతాన్ని ఆలపిం చారు. ఆ తర్వాత 1896వ సంవత్సరంలో కాంగ్రెస్ సమావేశాలలో వందేమాతరం పాడడం ఒక సాంప్రదాయంగా మారింది పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ సెక్రటరీ హరిబాబు, సీనియర్ సిటిజన్ పిన్ని వెంకటేశ్వర్లు, స్కూల్ ఫస్ట్ అసిస్టెంట్ సాయి కిషోర్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు వందేమాతర గీతాన్ని ఆలపించడం జరిగింది.



## స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తి గీతం వందేమాతరం

కనిగిరి, మేజర్‌న్యూస్: స్వాతంత్ర్య పోరాటానికి వందేమాతరం గీతం ఎంతో స్ఫూర్తినిచ్చిందని డివిఎస్పీ పి.సాయి ఈశ్వర్ యస్వంత్ అన్నారు. కనిగిరి పోలీస్ స్టేషన్ ఆవరణలో కనిగిరి డీఎస్పీ పి. సాయి ఈశ్వర్ యశ్వంత్ సీఐ షేక్ ఖాజావలి, ఎస్సై టి.శ్రీరామ్ పోలీసు సిబ్బందితో కలిసి వందేమాతరం గేయాన్ని బంకిమ్ చంద్ర చటర్జీ స్మరణార్థంగా ఆ గేయం 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కనిగిరి పట్టణంలోని ప్రభుత్వ హైస్కూల్, ఆక్స్ఫర్డ్ స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయుల సమక్షంలో వందేమాతరం గేయాన్ని ఆలపించారు. ఆ గేయానికి ఉన్న చారిత్రాత్మక ప్రాముఖ్యత, దేశభక్తి భావనను విద్యార్థులకు వివరించారు.



## పెండ్లికుమార్తెను ఆశీర్వదించిన ప్రముఖులు

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సిఎస్‌పురం పట్టణానికి చెందిన ఊసా వెంకటసుబ్బయ్య (లేట్) కుమార్తె, ఎన్డీఏ కూటమినేత కమతంరవి మరదలు నాగేశ్వరి వివాహ వేడుకల్లో పలువురు ప్రముఖులు పాల్గొని పెండ్లికుమార్తెను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొబ్బూరి రమేష్, గ్రంధి హేమసుందరం, బోయళ్ల నారాయణరెడ్డి, మన్నేపల్లి సురేష్, ఆర్.వి., పోకల మాలకొండయ్య, బోయినరాయుడు, సంగిశెట్టి సుబ్బారావు, కొండిశెట్టి శ్రీను, యస్.అంకబాబు, జివియస్ పలువురు అభిమానులు పాల్గొన్నారు.

## జగన్‌తో ప్రవీణ్ మాటామంతి



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: వైసీపీ విద్యార్థి విభాగం జాయింట్ సెక్రటరీ పాలపర్తి ప్రవీణ్ తాడేపల్లిలో జరిగిన కార్యక్రమంలో కొద్దిసేపు ఆ పార్టీ అధినేత జగన్తో ముచ్చటించారు. విద్యార్థుల్లో పార్టీ సిద్ధాంతాలను తీసుకుపోవడంతో పాటు స్థానిక సమస్యలను కూడా ఆయన దృష్టికి తీసుకుపోయారు. ఉప్పుగుండూరులోని వైఎస్ఆర్ విగ్రహంపై గుర్తు తెలియని వ్యక్తులు మడ్డి ఆయిల్ పోయడాన్ని ప్రవీణ్ జగన్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో జగన్ స్పందిస్తూ కేడర్ తాను ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని అధైర్యపడవద్దని చెప్పారు. ఇక తన కు పదవి దక్కేలా కృషి చేసిన మాజీ మంత్రి మేరుగు నాగార్జునకు ప్రవీణ్ ధన్యవాదాలు తెలిపారు.

## వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్‌గా శిద్దా సూర్యప్రకాష్



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: 2026వ సంవత్సరానికి వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్‌గా పారిశ్రామికవేత్త శిద్దా సూర్య ప్రకాష్ రావు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం హర్షిస్తూ సూర్య ప్రకాష్ రావు, జయశ్రీ దంపతులను ఈ సందర్భంగా సంతనూతలపాడుకు చెందిన వాసవి క్లబ్ జిల్లా సహాయ కార్యదర్శి వేమూరి నాగేంద్ర ప్రసాద్ రావు, వాసవి క్లబ్ మాజీ అధ్యక్షులు గ్రంధి లక్ష్మీప్రసాదరావు తదితరులు ప్రత్యేకంగా సత్కరించారు.



## పంచాయతీ సంక్షేమం మా లక్ష్యం

### – గుడిపాటిపల్లి సర్పంచ్ కటికల –

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని గుడిపాటిపల్లి గ్రామ పంచాయతీని పరిశుభ్రంగా ఉంచడమే తమ లక్ష్యమని గుడిపాటిపల్లి సర్పంచ్ కటికల రిబ్కా వెంకటరత్నం అన్నారు. శుక్రవారం సర్పంచ్ ఆధ్వర్యంలో వార్డు సభ్యులు కటికల అశోక్ గ్రామం పరిధిలో జంగిల్ క్లియరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని వీధులలో పెరిగిన చిల్ల చెట్లను తొలగించారు. గ్రామంలో ప్రతి ఒక్కరు వారి పరిసరాలను శుభ్రంగా ఉంచుకొని పంచాయితీ అభివృద్ధికి సహకరించాలని సర్పంచ్ కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కటికల అశోక్, గోన రమేష్, నతనీయులు, థియోఫిలాస్ పాల్గొన్నారు.

## శ్రీశైలం మల్లన్న సన్నిధిలో ముత్యాల నారాయణరెడ్డి



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన దక్షిణాది జ్యోతిర్లింగ క్షేత్రం శ్రీశైలం భ్రమరాంభ మల్లికార్జునస్వామి దేవస్థానంలో శుక్రవారం మండలంలోని అయ్యలూరివారిపల్లె పంచాయతీ ప్రథమపౌరుడు, జిల్లా వైసిపి ప్రధానకార్యదర్శి ముత్యాలనారాయణరెడ్డి మిత్రబృందం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా దేవస్థానంలో స్వామివారిని అమ్మవారిని దర్శించుకుని అభిషేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం దేవస్థానం అర్చకులు ముత్యాల నారాయణరెడ్డి, మిత్రబృందం సభ్యులను శేషవస్త్రంతో సత్కరించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ముత్యాల నారాయణరెడ్డి, గూడపురెడ్డి రమణారెడ్డి, పి.రామిరెడ్డి, జి.వెంకటరామిరెడ్డి, ముత్యాల రమణారెడ్డి, జి.వెంకటేశ్వరరెడ్డి తదితరులు ఉన్నారు.

## కాకుమాను భాస్కర్ కుటుంబానికి ఆర్థిక సహాయం



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పెరుగుపల్లి ఎస్సీ కాలనీకి చెందిన కాకుమాను భాస్కర్ మరణించిన విషయం తెలుసుకొని ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి రూ.5వేలు ఆర్థిక సహాయం చేసిన కనిగిరి నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ సతీమణి సర్పంచ్ దద్దాల మంజు భార్గవి కాకుమాను భాస్కర్ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించిన వైఎస్సార్‌సీపీ నాయకులు పల్లగుండ్ల చిన తిరుపాలు, వేల్పుల శ్రీను, వేల్పుల ప్రసాదు, దద్దాల పెదమాల కొండయ్య, కత్తి అబ్రహం, ముద్దా దావీదు, మంచు ఇస్సాకు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో సానికొమ్ము



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధి లోని వేములపాడు గ్రామంలో గురువారం నగరకంటి వెలుగొండయ్య కుమార్తె వివాహ మహోత్సవంలో మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతి రెడ్డి, వేములపాడు గ్రామ పార్టీ అధ్యక్షులు ముక్కు వెంకటేశ్వర్ రెడ్డి, మండల ఆర్యవైశ్య అధ్యక్షులు చక్క హనుమంతరావు, సర్పంచి మల్లెల తిరుపతయ్య పాల్గొని నూతన వధూ వరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ కోఆర్డినేటర్ కోతుల సుబ్బారావు గ్రామపార్టీ ఉపాధ్యక్షులు కోడిదల వెంకటేశ్వర్లు, గుంటకల చెన్నయ్య, గుంటగల వెంకటేశ్వర్లు, గాయం కాసులు దేవిరెడ్డి రాజారామిరెడ్డి, సుమిత్ర తిరుపతి రెడ్డి, చీకటి వెంకటసుబ్బయ్య, తెలుగుదేశం నాయకులు పాల్గొని పెళ్లి కుమారుడిని, పెళ్లి కుమార్తెను ఆశీర్వదించారు.





# మండల టిడిపి, అనుబంధ కమిటీల నియామకం

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: శుక్రవారం స్థానిక మండల టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి ఆదేశాలమేరకు మండల టిడిపి కమిటీ అదేవిధంగా మండల తెలుగురైతు, మండల ఐటీడీపీ, మండల ఎస్టీసెల్ కమిటీలను మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరి రమేష్, ప్రభుత్వ కనీసవేతనాల సలహామండలి సభ్యులు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య ప్రకటించారు. ఈ సందర్భంగా మండల టిడిపి అధ్యక్షుడుగా గతంలో ప్రకటించిన బొబ్బూరి రమేష్, ఉపాధ్యక్షుడు బత్తుల శ్రీనివాసులు, ప్రధానకార్యదర్శి గుజ్జుల తిరపతయ్య, కార్యనిర్వాహక కార్యదర్శులు గెనుపుల శ్రీనివాసులురెడ్డి, బొర్రాజు పెదనారాయణ, కుక్కా తిరపతయ్య, కార్యదర్శులు గల్లా చెన్నయ్య, పోకల మాల్యాద్రి, బండారు రవి కోశాధికారి కేశనపల్లి యేసుదాసును నియమించారు. మండల తెలుగు రైతు అధ్యక్షుడుగా మిరియం మల్లికార్జున, ఉపాధ్యక్షుడు గజ్జలకోటిరెడ్డి, ప్రధానకార్యదర్శి కోటగిరి శ్రీనివాసులు, కార్యనిర్వాహక కార్యదర్శులు వల్లపుశెట్టి వెంకటనారాయణ, యారవ తిరపతయ్య, మితికేల సత్యనారాయణ,కార్యదర్శులు గడ్డం సుబ్బారెడ్డి, ముప్పాళ్ల వెంకటనారాయణ, బండారు వెంకటరామయ్యలను నియమిస్తూ ప్రకటించారు. మండల ఐటీడీపీ అధ్యక్షుడుగా చింతం నాగభూషణం, ఉపాధ్యక్షులు రేనాటి సుభాష్, మెన్నుల వెంకటరమణయ్య, ప్రధానకార్యదర్శి దేవండ్ల భరత్ రాజు, కార్యనిర్వాహక కార్యదర్శులు పావలి సురేష్, సయ్యద్ నాయబ్, టి.సురేంద్ర, కార్యదర్శులు షేక్ ఖాదర్ బాషా, బత్తుల గిరి, షేక్ టొపిక్ ఉమర్‌లను ప్రకటించారు. మండల టిడిపి ఎస్టీసెల్ అధ్యక్షుడుగా గాయపు వెంకటస్వామి, ఉపాధ్యక్షులు శ్రీరాంకొండయ్య,ఉబ్బరపు శ్రీనివాసులు, ప్రధానకార్యదర్శి గాయపు పిచ్చయ్య, కార్యనిర్వాహక కార్యదర్శులు జగన్నాథం నాగరాజు, జె.నారాయణ, ఉదయగిరి కిష్టయ్య, కార్యదర్శులు రాగిపుల్లయ్య, సవరం రాజేష్, గాయపు తిరపతయ్యలను నియమిస్తూ ప్రకటించారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన కమిటీల కార్యవర్గ సభ్యులను పలువురు నాయకులు సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# నీరు కలుషితం కాకుండా ఎంపిడివో చర్యలు



కొమరోలు, మేజర్‌న్యూస్: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తుఫాను కారణంగా ఎక్కడైనా నీరు కలుషితమై ప్రజలు ఇబ్బందులు పాలు కాకుండా చర్యలు తీసుకోవాల్సిందిగా అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులు సెక్రెటరీలకు ఎంపీడీవో ఎస్ సత్యం శుక్రవారం తెలియజేశారు. నీరు కలుషితం కారణంగా కనిగిరి మండలంలో ఇబ్బందికర పరిస్థితులు తలెత్తయన్న వార్త విన్న నేపథ్యంలో అటువంటి పరిస్థితి ఎక్కడ పునరావృతం కాకుండా ఉండేలా వెంటనే చర్యలు తీసుకోవాల్సిందిగా పై అధికారులు ఆదేశాలు అందజేయడంతో, స్థానిక సిబ్బందికి సూచనలు ఇచ్చి, డిప్యూటీ ఎంపీడీవో జేసి హెచ్ చెన్నారావు, ఆర్డబ్ల్యూయస్ ఏఇ శ్రీనివాసులతో కలసి ఆయా గ్రామాలకు వెళ్లి అక్కడ ఓహెచ్ ఎస్ఆర్, జీఎల్ఎస్ఆర్ నుండి పంపిణీ జరుగుతున్న నీటిని పరిశీలించడం, కలుషితం కాకుండా క్లోరినేషన్ కార్యక్రమాన్ని కూడా చేపట్టడం జరిగింది. అంతేకాకుండా పైప్ లైన్ ద్వారా వెళ్లే నీరు కూడా ఎక్కడా కలుషితం కాకుండా, పంచాయతీ కార్యదర్శులు ఆయా గ్రామపంచాయతీలోని గ్రామాలు అన్నింటిలో ఒకసారి ఇంజనీరింగ్ అసిస్టెంట్, సచివాలయ సిబ్బందిని కలుపుకొని పరిశీలించి, ఎక్కడే కానీ కలుషిత నీరు పంపిణీ జరుగుతుందన్న పరిస్థితిని తీసుకురాకుండా రక్షిత మంచినీటిని ప్రజలకు అందించేలా చర్యలు తీసుకుంటూ, జాగ్రత్తగా ఉండాలని తెలియజేశారు. పంచాయతీ కార్యదర్శులు, సచివాలయసిబ్బంది పాల్గొన్నారు.

## 18న సామాజిక న్యాయంపై జరిగే ధర్నాలు, సదస్సులు జయప్రదం చేయండి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : దేశ సంపదలోనే కాకుండా, చట్టసభలలో, అన్ని రంగాలలో అందరికీ వాటా కావాలంటూ ఈనెల 18వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే ధర్నాలను, సదస్సులను జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య పిలుపునిచ్చారు. ప్రకాశం జిల్లా ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో సిపిఐ ప్రకాశం జిల్లా కార్యవర్గ సమావేశం కామ్రేడ్ కె.వి.కృష్ణగౌడ్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య మాట్లాడారు. ఈ సమావేశంలో సిపిఐరాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ప్రకాశం జిల్లా ఇంచార్జ్ జంగాల అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశం సమగ్రతకు యువత పాటుపడాలి

కనిగిరి, మేజర్‌న్యూస్: భారతదేశం సమగ్రతకు యువత పాటుపడాలని పట్టణ టీడీపి అధ్యక్షులు షేక్ ఫిరోజ్ అన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి ఆదేశాలమేరకు వందేమాతరం గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కనిగిరి టౌన్‌లోని ఎంఎస్ఎమ్ డిగ్రీ కాలేజ్ నందు విద్యార్థులతో కలిసి వందేమాతరం గీతం ఆలపన కార్యక్రమంలో పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ టౌన్ అధ్యక్షులు షేక్ ఫిరోజ్ మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో వందేమాతరం గీతం ఎంతో స్ఫూర్తినిచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ తెలుగుయువత అధ్యక్షులు దొడ్డా సురేష్, పార్టీ నాయకులు షేక్ నజీముద్దీన్, నిలిశెట్టి అంజి నాయుడు, షేక్ ఖాజా, షేక్ ఇలియాజ్, నాగ పాతూరు, మురళి బొందలపాటి, నరసింహ బుడబత్తిన నరసింహ, నామా పార్వతి, పూర్ణ,కాలేజ్ యాజమాన్యం, విద్యార్థులు పాల్గొన్నారు.





## కుందూరు నారాయణరెడ్డిని సన్మానించిన బలసాని

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని ముప్పాళ్ళపాడు సొసైటీ భవనం నందు శుక్రవారం నల్లగండ్ల గ్రామానికి చెందిన బలసాని కోటయ్యకు రెండవసారి కనిగిరి నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులుగా నియమితులైన సందర్భంగా సింగిల్ విండో ప్రెసిడెంట్ కుందరు నారాయణరెడ్డి శాలువాతో సత్కరించి పూలమాలలు వేసి శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ఫోటోను బహూకరించటం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ గాయం తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి మురహరి నరసయ్య, మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షులు తాతపూడి బుజ్జి, పగడాల శ్రీరాములు, సానికొమ్ము అక్కిరెడ్డి, మాజీ ఎంపీటీసీ కాటేపల్లి చిన ఆవులయ్య, నాగంపల్లి సుబ్బయ్య, యలనాటి ప్రభుదాస్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సొంత నిధులతో కొళాయిలు ఏర్పాటు



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని రామగోపాలపురం పంచాయతీలో 2024 ఎలక్షన్‌లో ఇచ్చిన మాట ప్రకారం రజకుల కుటుంబాలకి త్రాగు నీటికి ఇబ్బంది లేకుండ సొంత నిధులతో ఇంటి ఇంటికి కొళాయి ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు దేవిరెడ్డి రామి రెడ్డి, మండల పార్టీ తెలుగు యువత అధ్యక్షులు బొబ్బ రమణ రెడ్డి, డీలర్ దండగ రంగనాయకుల రెడ్డి, దండగ రంగ నాయకుల రెడ్డి, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వందేమాతరానికి 150 ఏళ్లు: ముత్తుముల కృష్ణకిశోర్



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణం జిల్లా బాలికల ఉన్నత పాఠశాలలో తెలుగుదేశం పార్టీ నాయకులు ముత్తుముల కృష్ణకిశోర్ రెడ్డి పాల్గొని సరస్వతి దేవి, వందేమాతరం గేయ రచయిత బంకిం చంద్ర చటర్జీ ఫోటోలకు పూలమాల వేసి ఉపాధ్యాయులు, విద్యార్థినులతో కలిసి వందేమాతరం గేయం ఆలపించారు కృష్ణకిశోర్ మాట్లాడుతూ ఈరోజు మన దేశానికి ఎంతో గౌరవదాయకమైన రోజు. మన స్వాతంత్ర్య సమర యోధులకు స్ఫూర్తి ఇచ్చిన, మన హృదయాల్లో దేశభక్తిని వెలిగించిన "వందే మాతరం" గేయానికి నేటితో 150 సంవత్సరాలు పూర్తవుతున్నాయి. ఈ గేయాన్ని 1875లో బంకించంద్ర ఛటర్జీ రాశారు. ఆ రోజుల్లో ఈ పాటను పాడటం అంటే బ్రిటిష్ పాలకులకు ఎదురు నిలబడటం. మన స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న వీరులు ఈ గేయాన్ని గట్టిగా పాడుతూ, దేశం కోసం ప్రాణాలను సైతం అర్పించారు. అందుకే ఈ రెండు పదాలు వందే మాతరం మనకెప్పుడూ గర్వకారణం ప్రభుత్వం ఈ శతాబ్ది వేడుకలను దేశవ్యాప్తంగా నిర్వహిస్తోంది. అదే స్ఫూర్తితో బాలికలుగా మీరు ఒక ప్రణాళిక ప్రకారం చదువుతూ ఉన్నత శిఖరాలను చేరుకోవాలని కోరుకుంటున్నానని తెలిపారు. అనంతరం రాజ్యాంగ దినోత్సవ పోటీల్లో నియోజకవర్గ స్థాయిలో గెలుపొందిన, జిల్లా స్థాయిలో డ్రాయింగ్ పోటీల్లో ఎన్నికైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. చివరిగా మండల ఎడ్యుకేషనల్ ఆఫీసర్ నాగభూషణం రెడ్డి, ఉపాధ్యాయులు, యాజమాన్యం, విద్యార్థులు అందరూ కలిసి క్రిష్ణ కిశోర్ రెడ్డిని శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వీరితోపాటు మండల ఎడ్యుకేషనల్ ఆఫీసర్ నాగభూషణం రెడ్డి, స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ పిడతల రమేష్ రెడ్డి, కౌన్సిలర్లు గడ్డం భాస్కర్ రెడ్డి, లోక్కు రమేష్, సొసైటీ బ్యాంక్ చైర్మన్ బాలేశ్వరయ్య, సంపత్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## ఐలవరం పాఠశాలలో వందేమాతరం గీత మహోత్సవం

భట్టిప్రోలు,మేజర్ న్యూస్: భట్టిప్రోలు మండలం ఐలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు వందేమాతరం గీతం రచించి 150 సంవత్సరాలు అయిన సందర్భంగా శుక్రవారం వందేమాతరం గీతాలాపన చేయటం జరిగింది.మరియు జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం సందర్భంగా ఐలవరం గ్రామంలో ఎన్.సి.సి మరియు స్కౌట్స్ అండ్ గైడ్స్ క్యాడెట్స్ లతో రాలీ నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మాచర్ల మోహనరావు మరియు ఎన్.సి.సి ఆఫీసర్ కె.దాదిమ్మ,తాండవ కృష్ణ,పడమట బాబు,స్థానిక పి.హెచ్.సి ఏ.ఎన్.ఎం.లు పాల్గొన్నారు.



## అనారోగ్యంతో వైసిపి కార్యకర్త మృతి

బాపట్ల, మేజర్‌న్యూస్: మండలం పరిధిలోని అదవి పంచాయతీ ఆదర్శనగర్ వైఎస్సార్ సీపీ కార్యకర్త రేవు రేడంకయ్య అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. మాజీ ఎమ్మెల్యే వైయస్సార్ సిపి పార్టీ బాపట్ల ఇంచార్జ్ కోనా రఘుపతి రేవు రేణుకయ్య పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సందర్భంగా కుమారుడు వెంకట కృష్ణారావును పరామర్శించారు. కార్యక్రమంలో బాపట్ల పట్టణ అధ్యక్షుడు కాగిత సుధీర్ బాబు బాపట్ల జిల్లా యువజన విభాగం అధ్యక్షులు కొక్కిలిగడ్డ చెంచయ్య వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షుడు కొక్కిలిగడ్డ ఏడుకొండలు సింగోతి పాలచంద్రావు కొక్కిలిగడ్డ రామచంద్రావు పిట్టు సాంబిరెడ్డి రాపురి శ్రీను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో కరెంట్ ఆఫీస్ ఏఏఓ మృతి



బాపట్ల, మేజర్‌న్యూస్: నిన్న రాత్రి విలియం బూత్ కాలేజీ వద్ద జరిగినటువంటి యాక్సిడెంట్లో బాపట్ల కరెంట్ ఆఫీస్ %ూూూ%(అసిస్టెంట్ అకౌంట్ ఆఫీసర్)రామ్ సురేష్ శుక్రవారం మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. కారు అతి వేగం వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తుంది కారు స్వాధీనం చేసుకుని పోలీసులు విచారణ చేపట్టారు.

## నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండలంలో ఇటీవల కురిసిన తుఫాను భారీ వర్షానికి మండలంలో రైతులు తీవ్రంగా నష్టపోయారని అందుకు జిల్లా వ్యవసాయ శాఖ మండల వ్యవసాయ శాఖ గ్రామాల్లో రైతులకు జరిగిన నష్టాన్ని ప్రభుత్వానికి నివేదికల ద్వారా తెలియజేసి నష్టపోయిన పంటలకు రైతులకు న్యాయంగా ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని జిల్లా సిపిఐ రైతు నాయకులు దేవండ్ల శ్రీనివాస్ కూటమి ప్రభుత్వాన్ని కోరారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలలో అమలు చేసిన వాటిని గురించి పదేపదే చెప్పుకునే విధానం కంటే దేశ ప్రజలకు అవసరమైన తిండి గింజలు కూరగాయలు పండించే రైతులకు ఈ వర్షం వల్ల జరిగిన నష్టానికి ప్రభుత్వం చొరవ తీసుకొని ఆర్థిక సహాయం అందించాలని శ్రీనివాస్ అన్నారు. పంటలు బొప్పాయి, అరటి పంటలు నష్టపోయినవారికి అన్నదాత సుఖీభవ పథకం డబ్బులు ప్రస్తుత పంటలు నష్టపోయిన డబ్బులు కలిపి ఒక్కొక్క రైతుకు ఎకరానికి రూ.50వేలు చొప్పున తక్షణమే ఇవ్వాలని శ్రీనివాస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## త్రిపుర సుందరి దేవిని దర్శించుకున్న భక్తులు





త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: జిల్లాలోని సుప్రసిద్ధమైన శ్రీమత్ బాలా త్రిపుర సుందరి దేవి అమ్మవారు శ్రీ పార్వతి సమేత త్రిపురాంతకేశ్వర స్వామి వారి ఆలయాలలోని దేవి దేవతలను ఈ కార్తీకమాసంలో దర్శించుకుని కోరికలు నెరవేర్చుకోవాలని శుక్రవారం కావడంతో మహిళలు అధిక సంఖ్యలో వచ్చి భక్తిశ్రద్ధలతో దీపము వెలిగించి దర్శించుకున్నారు వారికి కోరికలు నెరవేరుతాయని అధిక సంఖ్యలో వచ్చి దీపం వెలిగించి దర్శించుకున్నారు. కొండరైతే అమ్మవారు శ్రీ చక్ర పీఠం వద్ద ప్రత్యేక కుంకుమార్చన చేసి దర్శించుకున్నారు. సహజంగా వారంలో శుక్రవారం ఎక్కువ మంది వస్తారు ఈ కార్తీకమాసంలో శివపార్వతులతోపాటు శ్రీ బాలా త్రిపుర సుందరి అమ్మవారిని కూడా దర్శించు కున్నారు. వచ్చిన భక్తులకు దేవస్థానం కార్యనిర్వహణాధికారి అనిల్ కుమార్ పాలకమండలి చైర్మన్ సుబ్బారావు దేవస్థానం సిబ్బంది దేవాలయాన్ని ప్రధాన అర్చకులు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పూజాభిషేకం చేసి భక్తులకు అన్ని విధాల సహకరించారు. ఇలాంటి పర్వదినాల్లో సుదూర ప్రాంతాల నుంచి వచ్చి సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో పూజలు చేసి దర్శించుకుంటారు. వచ్చిన భక్తులకు దేవస్థానం వారు ఉచిత భోజన సదుపాయం కల్పించారు. అదేవిధంగా శివాలయం కొండపైన అయ్యప్పలకు శివ భక్తులకు కొందరు భక్తులు కార్తీక మాసం అంతా ఉచితంగా భోజన సదుపాయం కల్పిస్తున్నారు. దీంతో ఈ ఆలయాల కు మాసమంతా అధిక సంఖ్యలో వచ్చి స్వామి అమ్మవార్లను దర్శించుకుని అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించి వెళుతుంటారు శుక్రవారం వచ్చిన భక్తులకు దేవస్థానం సౌకర్యాలు కల్పించారు.

## విద్యుత్తు చౌర్యంపై దాడులు



తాళ్లూరు, మేజర్‌న్యూస్: విద్యుత్‌ను అక్రమంగా వినియోగించడం చట్టరీత్యా నేరమని డర్శి విద్యుత్ ఏడీఈ కృష్ణారెడ్డి, విజిలెన్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు హైమావతి అన్నారు. విద్యుత్ సిబ్బంది 35 బృందాలుగా ఏర్పడి మండలంలోని అన్ని గ్రామాల్లో దాడులు చేసి 2900 సర్వీసులను తనిఖీ చేశారు. అనంతరం తాళ్లూరులోని సబ్ స్టేషన్ వద్ద వివరాలు వెల్లడించారు. తనిఖీలో 29 మంది అక్రమంగా విద్యుత్ ను చౌర్యం చేస్తున్నట్లు గుర్తించి రూ.2లక్షల జరిమానా విధించామన్నారు. దాడుల్లో విజిలెన్స్ ఏడీఈలు శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, చెన్నకేశవులు, ఆపరేషన్ ఏడీఈ లు హరిబాబు, మోహన్ రావు, ఏఈ వి.శ్రీనివాసరావు, డివిజన్‌లోని ఏఈ, యల్ఐలు, లైన్ మెన్లు పాల్గొన్నారు.



## టిడిపి క్యాంపు కార్యాలయంలో ప్రజాదర్బార్

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల టీడీపీ క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య పాల్గొన్నారు. ప్రజల నుండి సమస్యలఅర్జీలు స్వీకరించి ఆయా విభాగాల శాఖలకు పంపించి త్వరగతిన పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ప్రజా దర్బార్ లో మొత్తం 115 అర్జీలు రాగా, పెన్షన్ 20 అర్జీలు ఇళ్ల స్థలాలు, 90 అర్జీలు ఇతర సమస్యలు 5 అర్జీలు వచ్చాయి. ఈ కార్యక్రమంలో చీరాల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్రనాథ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కౌతరపు జనార్దన్,చీరాల మున్సిపల్ చైర్మన్ మించాలా సాంబశివ రావు చీరాల మండల అధ్యక్షులు గంజి పురుషోత్తం, నాగేశ్వరరావు తేలప్రోలు, మొహిద్దిన్, శివ నాగమల్లేశ్వరి, బోయిన శివ, జంగిలి రాముడు, కారంపూడి పద్మిని , మరియు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

చీరాల, మేజర్‌న్యూస్: పేద ప్రజల వైద్య ఖర్చుల నిమిత్తం కూటమి ప్రభుత్వం మంజూరు చేసిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను బాపట్ల జిల్లా చీరాల టిడిపి కార్యాలయంలో శుక్రవారం లబ్ధిదారులకు ఎమ్మెల్యే కొండయ్య అందజేశారు. 81 మంది లబ్ధిదారులకు వైద్య ఖర్చుల నిమిత్తం కూటమి ప్రభుత్వం మంజూరు చేసిన సుమారు 48 లక్షల రూపాయల చెక్కులను ఎమ్మెల్యే కొండయ్య చేతుల మీదుగా అందజేశారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలో చీరాల నియోజకవర్గంలో అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న 591 మంది లబ్ధిదారులకు ఇప్పటి వరకు ఐదు కోట్ల 80 లక్షల రూపాయల చెక్కులను లబ్ధిదారులను అందజేయడం చేయడం జరిగిందని ఎమ్మెల్యే కొండయ్య తెలిపారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుకు ఎమ్మెల్యే కొండయ్య కు లబ్ధిదారులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ కౌతరపు జనార్దన్, టిడిపి మండల పార్టీ నాయకులు గంజి పురుషోత్తం కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి జాతీయ అప్రెంటిస్ మేళా



నిజాంపట్నం, మేజర్ న్యూస్: ప్రధానమంత్రి జాతీయ అప్రెంటిస్ షిప్ మేళ ఐటిఐ మరియు ఇంటర్మీడియట్ ఒకేషనల్ కోర్సు లో ఉత్తీర్ణులైన విద్యార్థులను ప్రభుత్వం ఐటిఐ నిజాంపట్నం కళాశాల నందు ఈనెల 10వ తేదీ ఉదయం 10 గంటలనుండి సాయంత్రం 5 గంటల వరకు ప్రధానమంత్రి జాతీయ అప్రెంటిస్ షిప్ మేళ నిర్వహించబడుతుందని జిల్లా ఐటిఐ కన్వీనర్ మరియు ప్రిన్సిపాల్ పి. ఉమామహేశ్వరి దేవి శుక్రవారం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రముఖ కంపెనీల యాజమాన్యాలు హాజరై ఈ మేళాలో ఐటిఐ ఉత్తీర్ణులైన విద్యార్థులు అప్రెంటిస్ శిక్షణ కొరకు ఎంపిక చేస్తారని ఆమె తెలిపారు. అప్రెంటిస్ అవకాశాలను సద్వినియోగపరుచుకోవాలని ఆమె కోరారు. వివరాల కొరకు 8074516183 నెంబర్ ని సంప్రదించాలన్నారు.

## ఈదుపల్లిలో ఉచిత పశువైద్య శిబిరం



నగరం, మేజర్‌న్యూస్: జిల్లా శ్రీ సత్యసాయి గ్రామ సేవా విభాగం ఆధ్వర్యంలో రేపల్లె, కర్లపాలెం సేవా సమితుల సహకారంతో మండల పరిధిలోని ఈదుపల్లిలో శుక్రవారం ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈదుపల్లి, పరిసర ప్రాంతాల పశువులకు జనరల్ కేసులు 182, గైనిక్ 42, డీవార్మింగ్ 67, మొత్తం 501 పరీక్షలు నిర్వహించారు. విశ్రాంత పశువైద్య నిపుణులు పున్నయ్యశాస్త్రి రైతులకు ఉచిత మందులు, పశువుల దాణా, 100 జామ మొక్కలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కర్లపాలెం, రేపల్లె సమితి సభ్యులు, పశువైద్యులు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.




## వగ్గంపల్లిలో ఫీడ్ బజార్ ప్రారంభం

### – పశుసంపద అభివృద్ధికి కొత్త దిశ –

పామూరు, మేజర్‌న్యూస్: రైతు పశుసంపదలో ఆర్థికాభివృద్ధి సాధించాలన్న లక్ష్యంతో మండలంలోని వగ్గంపల్లి గ్రామంలో ఫీడ్ బజార్ పశు ఆహార దుకాణం శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. చిలంకూరు రోడ్ వద్ద కొత్తగా నిర్మించిన ఈ దుకాణ ప్రారంభోత్సవానికి రైతులు, వ్యాపారులు, యువత పెద్ద ఎత్తున హాజరయ్యారు. దుకాణ నిర్వాహకుడు గుర్రం గురువీర మాట్లాడుతూ రైతు కష్టపడి పెంచే పశువే ఇంటి బంగారం అని ఆ బంగారానికి ఉత్తమమైన ఆహారం అందించడం తమ ప్రధాన బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాలతో తయారయ్యే ఫీడ్‌బజార్ పశు ఆహారం వాడితే పశువుల ఆరోగ్యం మెరుగవడమే కాకుండా పాలఉత్పత్తి గణనీయంగా పెరుగుతుందని వివరించారు. ప్రతి రైతు ఇంటా సంతోషం, సంపద నిండాలని ఫీడ్ బజార్ లక్ష్యం అని గురువీర అన్నారు. రైతు అభివృద్ధే దేశాభివృద్ధికి పునాది అని అందుకే సరసమైన ధరల్లో ఉత్తమ నాణ్యతతో పశు ఆహారం అందిస్తున్నా మని పేర్కొన్నారు. రైతు సంతోషమే తమ గర్వకారణమని ఆయన స్పష్టం చేశారు.

## స్కౌట్స్ విద్యార్థుల ర్యాలీ




టంగుటూరు, మేజర్‌న్యూస్: విద్యార్థులను ఉత్తమపౌరులుగా తీర్చిదిద్దడంలో భారత్ స్కౌట్ అండ్ గైడ్స్ ఎంతో దోహదపడుతుందని, జిల్లాలో స్కౌట్ అండ్ గైడ్స్ 130 యూనిట్లు నిర్వహిస్తున్నామని, స్కౌట్ అండ్ గైడ్స్ జిల్లా కార్యదర్శి తన్నీరు బాలాజీ అన్నారు. భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ వ్యవస్థాపక దినోత్సవ సందర్భంగా శుక్రవారం మర్లపాడు ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలోముఖ్య అతిథిగా పాల్గొన్న కార్యదర్శి, టంగుటూరు ఎంఈఓ 2 విద్యార్థులతో స్కౌట్ జెండా ఎగురవేయించి ప్రతిజ్ఞ చేయించారు. స్కౌట్స్ సేవా కార్యక్రమాల పట్ల అవగాహన కల్పిస్తూ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు చుండూరు చలపతిరావు మాట్లాడుతూ భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ వల్ల విద్యార్థుల్లో దేశభక్తి క్రమశిక్షణ అలవడుతుందని అందుకోసం పిఎంశ్రీ స్కూళ్లలో ప్రభుత్వం యూనిట్లు నెలకొల్పిందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కౌట్ మాస్టర్ జె.అంజయ్య, ఉపాధ్యాయులు చదలవాడ శ్రీనివాసులు, లక్ష్మీ సునంద,భాగ్యలక్ష్మి, సుస్మిత,సుధీర్, విద్యార్థులు స్కౌట్స్‌అండ్ గైడ్స్ పాల్గొన్నారు.

## ఘనంగా వందేమాతరం వేడుక



పంగులూరు, మేజర్‌న్యూస్: స్వాతంత్ర ఉద్యమంలో కోట్లాది మంది ప్రజలకు స్ఫూర్తి నింపింది వందేమాతర గీతం అని పంగులూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కే స్వరూప రాణి అన్నారు. మండల కేంద్రం పంగులూరు లోని ఎంపీడీవో కార్యాలయంలో వందేమాతరం గీతానికి 150 సంవత్సరములు పూర్తికాబడిన సందర్భముగా సామూహికంగా వందేమాతర గీతం ఆలపించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.స్వరూపరాణి, బంకిమ్ చంద్ర చటర్జీ గారి చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ యం.పి.డి.ఓ కె.సుమంత్, మెడికల్ ఆఫీసర్ కె.శివచెన్నయ్య, కార్యాలయ పరిపాలనాధికారి టి.రమేష్, అగ్రికల్చర్‌ఎక్స్‌టెన్షన్‌అధికారి రిబ్కా కార్యాలయసిబ్బంది పాల్గొన్నారు.

## రామాలయంలో ప్రత్యేక పూజలు



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు గంగవరం గ్రామంలో పూర్వం 200 సంవత్సరాల క్రితంలో ఉన్న రామ మందిరంలో ఆలయ అర్చకులు సీతారామ దీక్షితులు కార్తీక మాసంలో విశేష మైన పూజలు నిర్వహించారు. కృత్తిక నక్షత్రం సందర్భంగా సహస్ర నందా దీపాలంకరణ కార్యక్రమం కన్నుల పండుగగా నిర్వహించారు. గ్రామ ప్రజలు మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దీపాలు వెలిగించారు.

# బీసీ హాస్టల్లో స్పృహ తప్పిన విద్యార్థులు



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని జరుగుమల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉదయం 9 గంటల సమయంలో పాఠశాలల్లో ప్రతిజ్ఞ చేసే సమయంలో పూర్తిచేసుకుని తరగతి గదులకు వెళ్లే క్రమంలో బీసీ హాస్టల్ నుంచి ఐదుగురు విద్యార్థులు స్పృహతప్పి కిందకు పడిపోవడంతో కంగారుతో ఐఈ కోఆర్డినేటర్ సంజీవరావు ఆ విద్యార్థులను దగ్గర్లో ఉన్న ఆర్.ఎం.పి వైద్యశాలకు తరలించగా అక్కడ బెడ్లు చాలకపోవడంతో దగ్గర్లో ఉన్న ప్రభుత్వ వైద్యశాలకు తీసుకువెళ్లారు. అప్పటికే అందుబాటులో ఉన్న వైద్యాధికారి కావ్య ఆ విద్యార్థులను వైద్య పరీక్షలు చేయించారు. విద్యార్థులు కొంతమంది సక్రమంగా హాస్టల్లో తినకపోవడం వల్ల విద్యార్థులకు కళ్ళు తిరిగిల పడిపోవడం సహజమన్నారు. పడిపోవడం అయినప్పటికీ హాస్టల్ వార్డెన్ కుకింగ్ నిర్వాహకులను పిలిపించి వాళ్లని మెనూ ప్రకారం పెడుతున్నారా లేదా అని ప్రశ్నించారు. కొంతమంది పిల్లలు చాలిచాలనంతగా తిని వెళ్తున్నారని వార్డెన్ వైద్యాధికారికి సమాధానం ఇచ్చారు. దీంతో వైద్య అధికారి విద్యార్థులతో మాట్లాడుతూ కడుపు నిండగా తినాలని చెప్పడం జరిగింది అయితే ఇకనుంచి హాస్టల్లో తనిఖీలు ఉంటాయని కాచి చల్లార్చినీటి విద్యార్థులకు అందించాలని హాస్టల్ వార్డెన్‌కు సూచించారు. తమ పిల్లలు కళ్ళు తిరిగి పడ్డారని సమాచారం అందుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు వైద్యశాలలో చేరుకుని కోరుకునే ఉన్న తమ పిల్లల్ని చూసి శాంతించారు. ఈ పిల్లలు 9వ తరగతి ఏడవ తరగతి చదువుకునే విద్యార్థులని గుర్తించడం జరిగిందన్నారు వీరిని కిశోర బాలికలు యుక్త వయసులో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి సూచించినట్లు వైద్యాధికారి కావ్య తెలిపారు. అనంతరం బీసీ హాస్టల్‌ను సహాయ సంచాలకులు దయాకర్ స్పృహతప్పిన విద్యార్థులు ఎలా ఉన్నారని అడిగి తెలుసుకున్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

### – జిల్లా స్థాయి హాకీ పోటీలలో విద్యార్థుల ప్రతిభ



బాపట్ల మేజర్‌న్యూస్: బాపట్ల ఉమ్మడి గుంటూరు జిల్లాలో 7 నవంబర్ 2025న అండర్-17 బాలబాలికల హాకీ ఎంపికలు జిల్లా పరిషత్ హై స్కూల్ చెరువు, జమ్ములపాలెంలో నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో ఎంపికైన ప్రతిభావంతులైన విద్యార్థి, విద్యార్థినులు నవంబర్ లోనే జరగనున్న రాష్ట్రస్థాయి హాకీ పోటీలలో జిల్లాను ప్రతినిధించనున్నారు.ఈ కార్యక్రమానికి బాపట్ల జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. పురుషోత్తం ఇంటర్నేషనల్ హాకీ హాకీ ఆంధ్రప్రదేశ్ సెక్రటరీ జి హర్షవర్ధన్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.వి. కృష్ణారావు, వ్యాయామ ఉపాధ్యాయులు బోయిన వీరచంద్ర జిల్లాలోని వివిధ పాఠశాలల నుండి వచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు,డీఎస్సీ హాకీ కోచ్ వెంకట్ గ్రామప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## చేనేతలకు సీఎం హామీలు అమలు చేయాలి : సత్యనారాయణ



చీరాల మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో చీరాల చేనేత జోలి శాఖ కార్యాలయం ఎదుట చేనేత కార్మికులు శుక్రవారం ధర్నా నిర్వహించారు. సంఘం జిల్లా కార్యదర్శి మురుగుడు సత్యనారాయణ మాట్లాడుతూ, తుఫాన్ ప్రభావిత బాపట్ల జిల్లాలో చేనేత కార్మికులకు ప్రభుత్వం ప్రకటించిన రూ.5 వేల ఆర్థిక సహాయం తక్షణం అందించాలని, ముఖ్యమంత్రి చేనేతలకు ఇచ్చిన హామీలు ఉచిత విద్యుత్తు, జీఎస్టీ రద్దు, బకాయిల చెల్లింపు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ కన్వీనర్ పి. కొండయ్య, చేనేత జన సమాఖ్య నాయకుడు మునగాల వెంకటేశ్వరరావు తదితరులు మాట్లాడారు. అనంతరం చేనేత కార్మికులు ఇన్‌చార్జి ఏడీడి వెంకటేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు.

## నూతన సబ్ స్టేషన్ మంజూరు చేయాలని విద్యుత్ శాఖ సిఎండి పుల్లారెడ్డికి వినతి

దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని వెలుగొండ ప్రాజెక్టు అతిథి గృహములో విద్యుత్ శాఖ సియండి పి.పుల్లారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన అంబటి వీరారెడ్డి, విద్యుత్ కాంట్రాక్టర్ దొడ్డా శేషాద్రి, పలువురు అధికారులు కలిశారు. ఈ సందర్భంగా సియండి పుల్లారెడ్డితో రైతులు మాట్లాడుతూ మా గ్రామంలో లోవోల్టేజి కారణంగా చాలా ఇబ్బంది పడుతున్నామని నూతన సబ్ స్టేషన్ మంజూరు చేయాలని కోరారు.

## బిక్షదాత శ్రీనివాసవర్మకు ఘనసన్మానం



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సిఎస్‌పురం పట్టణంలోని పామూరు వెళ్లే రహదారిలోని అయ్యప్పస్వామి పీఠం మాలధారణ స్వాములకు అదేవిధంగా వి.ఆర్.నగర్ అయ్యప్పస్వామి దేవస్థానం నందు మాలధారణ స్వాములకు మండలంలో చింతపూడు గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు, జీవిఆర్ ట్రస్టు చైర్మన్ గుంటిమడుగు శ్రీనివాసవర్మ బిక్షవసతి కల్పించారు. ఈ సందర్భంగా ఆయా దేవస్థానంల మాలధారణ స్వాములు శ్రీనివాసవర్మను స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ స్వాములకు బిక్షవసతి కల్పించడం అదృష్టమని అయ్యప్పస్వామి ఆశీస్సులు ఎల్లవేళల ఉండాలని పలువురు అన్నారు. ఈ కార్యక్రమంలో మాలధారణ స్వాములు, పలువురు అభిమానులు ఉన్నారు.

## కోట్లాదిమందికి స్ఫూర్తి నింపింది వందేమాతరం



పంగులూరు, మేజర్‌న్యూస్: స్వాతంత్ర సమరం దిశగా భరత జాతిని జాగృతం చేసిన గీతం వందేమాతరం అని కొండ మంజులూరు హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఐ అనిత అన్నారు. శుక్రవారం వందేమాతరం గీతం రచించి 150ఏళ్ళు పూర్తైన సందర్భంగా పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులందరితో వందేమాతరం గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం అనిత మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో కోట్లాదిమంది ప్రజలకు స్ఫూర్తి నింపింది వందేమాతర గీతం అని అన్నారు. విద్యార్థులకు దేశభక్తి విలువలను తెలియజేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నారాయణస్వామిని దర్శించుకున్న ఏసి చంద్రశేఖర్ దంపతులు



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం శ్రీనారాయణ స్వామి దేవస్థానంలో శుక్రవారం ప్రసిద్ధిగాంచిన మాల కొండ మాల్యాద్రి లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం ఇఓ, సహాయ కమీషనర్ చంద్రశేఖర్ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకున్న చంద్రశేఖర్ దంపతులను దేవస్థానం అర్చకులు ప్రసాదశర్మ స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థానం అభివృద్ధి గురించి ఏసి చంద్రశేఖర్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

# వెల్లటూరు పాఠశాలలో మాక్ అసెంబ్లీ

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: ఒకే దేశం,ఒకే పన్ను,ఒకే మార్కెట్ అని నినాదంతో మన దేశ ప్రధానమంత్రి జిఎస్టి 2.0 ను తీసుకొచ్చారని,మన రాష్ట్ర ప్రజల శ్రేయస్సు మా ప్రభుత్వ కర్తవ్యం అంటూ,పేద విద్యార్థులకు,మధ్య తరగతి మహిళల కు,రైతులకు వరం లాంటిది అంటూ,గూగుల్ ఏ వన్ తో మన రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల చేసుకున్న ఒప్పందం వల్ల ఉద్యోగ అవకాశాలు, సాంకేతికంగా రాష్ట్రం ఏ విధంగా అభివృద్ధి చెందుతుందో,మన రాష్ట్ర ప్రజలకు దేశానికి ఎలా లబ్ధి పొందుతారు అని,కళ్ళకు కట్టినట్లుగా మాక్ అసెంబ్లీలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్లటూరుకు చెందిన విద్యార్థినిలు అసెంబ్లీలో స్పీకర్ లాగా, ప్రతిపక్ష నాయకులుగా మంత్రులుగా అసెంబ్లీలో బిల్లులు ఎలా ప్రవేశపెడ తారు,అధికార పక్షం ప్రతిపక్షం ఎలా చర్చిస్తారు. తరువాత అందరూ ఆమోదయోగ్యంగా బిల్లును ఎలా ఆమోదిస్తారు అనే కార్యక్రమాన్ని చేయడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు కర్ర అరుణకుమారి తెలిపారు.అనేక అంశాల మీద విద్యార్థులకు శిక్షణను సాంఘిక శాస్త్ర ఉపాధ్యా యులు గుర్రం మురళీమోహన్ ఇవ్వడం జరిగింద న్నారు.కార్యక్రమంలో నక్క వెంకటే శ్వర్లు, కుటుంబరావు,ఎస్టేట్ బాబు, శివరా మకృష్ణ, బేబీ, పద్మ, విజయలక్ష్మి,రాణి తదితరులు పాల్గొన్నారు.






## సోషలిజమే మానవ వికాస మార్గం: సిపిఎం

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల గడియారస్థంభం సెంటర్‌లో అక్టోబర్ విప్లవ దినోత్సవం సందర్భంగా సీపీఎం పార్టీ జెండా ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సి.హెచ్. గంగయ్య మాట్లాడుతూ, కార్పొరేట్ శక్తులు కార్మికుల హక్కులను నిర్వీర్యం చేస్తున్నాయని విమర్శించారు. ప్రపంచాన్ని సంక్షోభం నుండి కాపాడగల మార్గం సోషలిజమేనని తెలిపారు.1917 అక్టోబర్ విప్లవం కష్టజీవుల జీవితాల్లో వెలుగునిచ్చిన చారిత్రక ఘట్టమని గంగయ్య పేర్కొన్నారు. పెట్టుబడిదారీ వ్యవస్థ, నయా ఉదారవాదం పేరుతో జరుగుతున్న దోపిడీని ఖండించారు. హిందూత్వ రాజకీయాలు, కార్పొరేట్ దోపిడీకి వ్యతిరేకంగా ప్రజలు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.సోషలిజం వల్లే శ్రామిక వర్గ హక్కులు, సమానత్వం, ప్రజాస్వామ్యం సాధ్యమవుతాయని గంగయ్య స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎన్. బాబురావు, ఎం. వసంతరావు, పి. కొండయ్య, ఎల్. జయరాజు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్సిల్స్ పంపిణీ

వేటపాలెం, మేజర్‌న్యూస్ : వేటపాలెం సర్వోదయ కాలనీ ఎం.పి.పి. పాఠశాల విద్యార్థులకు బండ్ల బాపయ్య హిందూ జూనియర్ కళాశాల (వేటపాలెం) 1992 సంవత్సరం ఎస్.ఎస్.సి విద్యార్థులు శుక్రవారం నోట్‌బుక్స్, ప్రిన్స్ పెన్సిల్స్, డ్రాయింగ్ బుక్స్, కలర్ పెన్సిల్స్‌ను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఉమ్మిటి సాంబశివరావు, కొత్త శ్రీనివాసరావు, వడ్డే శేషయ్య, గోలి సుబ్బారావు, బొమ్మిడి రాంబాబు, బాపనపల్లి విప్రనారాయణ, చిలంకూరి శ్రీరామ్ పాల్గొన్నారు.విద్యార్థుల ఉత్సాహం హర్షణీయమని నిర్వాహకులు తెలిపారు. ఉపాధ్యాయులు, ఉపాధ్యాయు రాళ్లు కూడా ఈ కార్యక్రమంలో భాగమయ్యారు.

## 9న ఉచిత మెగా కంటి వైద్య శిబిరం



అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆధ్వర్యంలో ఈనెల 9వ తేదీన ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ చిన్ని శ్రీనివాసరావు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మానం మురళి మోహన్ దాస్ తెలిపారు. కళాశాల ఆవరణలో శుక్రవారం పాంప్లెట్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ, శంకరా కంటి వైద్యశాల సంయుక్తంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయన్నారు. నియోజకవర్గంలో కంటి సమస్యతో బాధపడుతున్న వారందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని వారు కోరారు. 9వ తేదీ ఆదివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు కంటి వైద్య శిబిరం కొనసాగుతుంద న్నారు.



## శివపార్వతి ముఖద్వారం ప్రారంభోత్సవం

వేటపాలెం, మేజర్‌న్యూస్: వేటపాలెం మండలం రామన్నపేట గ్రామంలోని శ్రీ రామలింగ చౌడేశ్వరి అమ్మవారి ఆలయంలో శివపార్వతి ముఖద్వారం ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది.ముఖద్వారం నిర్మాణాన్ని దాతలు, మాజీ జెడ్పిటీసీ పసుమర్తి వెంకట సుబ్బారావు ధర్మపత్ని కోటేశ్వరమ్మ పెద్ద కుమారుడు పసుమర్తి మల్లికార్జునరావు ధర్మపత్ని బాల వెంకట పద్మకుమారి ప్రారంభించారు.ప్రారంభోత్సవానంతరం ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు నిర్వహించబడినవి. స్వామివారికి పెద్ద ప్రసాదాలు సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సేనాధిపతులు, ఆలయ కమిటీ ప్రతినిధులు, బాపట్ల జిల్లా దేవాంగ సంక్షేమ సంఘం సభ్యులు, రామన్నపేట గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఆచార్య ఎన్.జి.రంగా 125వ జయంతి వేడుకలు



బాపట్ల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని అప్పికట్ల గ్రామంలో ఆచార్య ఎన్జీరంగా విగ్రహానికి ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు,ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ జీవితాంతం రైతుల హక్కుల కోసం పోరాడిన మహానుభావుడు రైతు నాయకుడు స్వాతంత్ర్య సమరయోధుడు అని కొనియాడారు. 125వ జయంతి సందర్భంగా గ్రామస్తులందరికీ మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఇనుగంటి గాంధీ, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



## సానికొమ్ము అంకిరెడ్డికి ఘన సన్మానం

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధి లోని హాజీపురం గ్రామానికి చెందిన సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు సానికొమ్ము అంకి రెడ్డిని హనుమంతునిపాడు మండలం క్లస్టర్ ఇంచార్జ్ గాయం తిరుపతిరెడ్డి ప్రధాన కార్యదర్శి మురహరి నరసయ్యలు శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మండల తెలుగుదేశం పార్టీ నాయకులకు ఎన్నుదన్నుగా ఉండి 2024లో మన ఉగ్ర నరసింహారెడ్డి గెలుపు ఖాయం అని చెప్పిన ఏకైక వ్యక్తి అంకిరెడ్డిని ఆయన చెప్పిన విధంగా మన ఉగ్ర నరసింహారెడ్డిని గెలిపించుకోవడం మనకెంతో ఆనందంగా ఉందని ఇలాంటి సీనియర్ నాయకులు పార్టీకి ఎల్లవేళలా అండదండగా ఉండాలని రాబోయే రోజుల్లో పార్టీ అభివృద్ధికి గెలుపుకు పెద్దల సాయం అవసరమని తెలియజేశారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి వేమూరు నియోజకవర్గ సమన్వయకర్త వరికూటి అశోక్ బాబు సూచనల మేర మెడికల్ కాలేజీ ల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా భట్టిప్రోలు మండలం పెసర్లంక గ్రామంలో గ్రామ కమిటీ అధ్యక్షులు గుజ్జర్లమూ డి రాజు,ఆధ్వర్యంలో కోటి సంతకాల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సంతకాలు సేకరించటం జరిగింది.ఈ కార్యక్రమంలో భట్టి ప్రోలు మండలం కన్వీనర్ పడమట శ్రీనివా సరావు,యన్నం సురేష్ ,దోవ మంగేశ్వర రావు, బోరుగడ్డ శేషగిరి, దోవ రాఘవేం ద్రరావు,చింతమోటు గ్రామ కమిటీ అధ్యక్షుడు జంపని రవి, పెదలంక గ్రామ కమిటీ అధ్యక్షుడు నరేష్,జయకృష్ణ,ప్రశాంత్, పాల్ దినకరన్ బాబు తదితరులు పాల్గొన్నారు.




## పేస్‌లో జాతీయ గీతం 150వ సంవత్సర వేడుకలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: స్థానిక పేస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్, ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో 'వందేమాతరం' జాతీయ గీతం 150 సంవత్సరాల పూర్తి సందర్భంగా మాస్ సింగ్ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొని దేశభక్తి గీతాన్ని సమూహంగా ఆలపించారు. జాతీయ గీతానికి 150 సంవత్సరాలు పూర్తయిన ఈ సందర్భం దేశభక్తి స్ఫూర్తిని మరింతగా పెంచుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్, ప్రిన్సిపాల్ డాక్టర్ జివికె మూర్తి, డీన్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ ఆర్.వీరాంజనేయులు, డీన్ అక్కడ మిక్స్ డాక్టర్ సివి సుబ్బారావు, డీన్ ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ కే.రూప అక్కేషు, డీన్ ఫస్ట్ ఇయర్ డాక్టర్ జి.సుబ్బారావు, ఇతర విభాగ అధిపతులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ ఎం.మల్లికార్జున్ రావు, బి.సురేష్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ గీతం ప్రాముఖ్యత, దాని చరిత్ర గురించి అవగాహన కల్పించారు.

## చేనేతలకు ఉచిత విద్యుత్తుపై అవగాహన

అద్దంకి, మేజర్‌న్యూస్: మండలంలోని కలవకూరు గ్రామానికి చెందిన చేనేతలకు ఉచి త విద్యుత్ పై అవగాహన కార్యక్రమం శుక్రవారం జరిగింది. విద్యుత్ ఈఈ నల్లూరి మస్తాన్ రావు, ఎడిఈ దామోదరం, ఏ ఈ శివప్రసాద్ శుక్రవారం గ్రామం లోని చేనేత కార్మికుల కుటుంబాలను సందర్శిం చారు. మగ్గం పనులను పరిశీలించారు. వారికి ప్రభు త్వం ఇస్తున్న 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు గురించి తెలియజేసినారు. ఈ పథకం కింద లబ్ధి అందని వారు తమ వద్ద గల గుర్తింపు కార్డు మరియు ఆధారు కార్డులతో మీ సేవ కేంద్రం నందు ధరఖాస్తు చేసుకొవచ్చన్నారు. లేదా తమ శాఖ లైన్మన్ ను కలిసి సంబంధిత పత్రాలు అందజేయాలన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్ద కటారి నాగేశ్వరరావు, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

